ప్రజాశక్తి

మంగళవారం 11 జులై 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న కెవిం.శ్రీనివాస్

అనకాపల్లి కలెక్టరేట్ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న నాగశేషు

ఇక సమరమే!

- సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం
- కలెక్టరేట్ల వద్ద ప్రారంభమైన అంగన్‌వాడీల 36 గంటల మహాధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, అనకాపల్లి విలేకరి, కలెక్టరేట్, విశాఖ

అంగన్‌వాడీ కేంద్రాలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే కుట్రలను తిప్పికొడుతూ, దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగించాలని వక్తలు అన్నారు. రాజకీయ జోక్యం అరికట్టి, ఒత్తిళ్లులేకుండా చూడాలని పునరుద్ఘాటించారు. అఖిల భారత కోర్కెల దినం సందర్భంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు 36 గంటల ధర్నా సోమవారం ప్రారంభమైంది. యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.నాగశేషు మాట్లాడుతూ, పాదయాత్ర సందర్భంగా తెలంగాణ కంటే అంగన్‌వాడీలకు ఎక్కువ వేతనాలు పెంచుతామని జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని తక్షణమే అమలుచేయాలన్నారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యంచేసేందుకు చేస్తున్న ప్రతి ప్రయత్నాన్నీ పోరాటాల ద్వారా అడ్డుకున్నట్లే, పోరాటాలతోనే కనీస వేతనం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు, టిఎ, డిఎ, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ సదుపాయాలు సాధించుకోవాలన్నారు. 300 దాటిన మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చి, వేతనాలు పెంచాలని కోరారు. ఒకవైపు ప్రీ స్కూల్ నడిపే అవకాశంలేకుండా

మిగతా 2లో..

ఆందోళనకు సిపిఎం మద్దతు : లోకనాథం

అంగన్‌వాడీలు చేపట్టిన 36 గంటల ధర్నాకు సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పేర్కొన్నారు. ఐసిడిఎస్ పరిరక్షణ, అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలుచేయాలని చేపట్టిన న్యాయమైన ఆందోళనను బలపరుస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉన్మాదిలా పవన్‌కల్యాణ్ మాటలు

మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : వారాహి రెండో విడత యాత్రలో పవన్‌కల్యాణ్ ఉన్మాదిలా మాట్లాడుతున్నారని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. సోమవారం సర్క్యూట్ హౌస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడు తాను అధికారంలోకి వస్తే ఏమి చేస్తానన్నది చెప్పకుండా నిత్యం ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని నిందిస్తూ ఉన్మాదిలా ప్రవర్తిస్తూ, హావభావాలు ప్రదర్శించడం సరికాదన్నారు. 2024 ఎన్నికల్లోనూ ఆయనకు ఘోర పరాభవం తప్పదన్నారు. సినిమా కమెడియన్లు, యాక్టర్లు చాలా మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, చివరకు మంత్రులు కూడా అయ్యారని, నిలకడలేని తనంతో పవన్‌కల్యాణ్ కనీసం ఎమ్మెల్యే కూడా కాలేకపోయాడని ఆరోపించారు ఆయన తల్లి, భార్యను వైసిపి నేతలెవరూ ఏమీ అనలేదన్నారు.

వాలంటీర్ల వ్యవస్థను దేశ ప్రధాని సైతం అభినందించారని, ఐఎఎస్‌లకు శిక్షణలో కూడా ఈ అంశాన్ని చేర్చారని గుర్తుచేశారు. అటువంటి వ్యవస్థపై ఇష్టంవచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. పవన్ కల్యాణ్‌ను చూస్తేనే ప్రజలు, ముఖ్యంగా యువతులు భయపడుతున్నారని పేర్కొన్నారు.

ధరలపై వినూత్న నిరసన

నిరసన తెలుపుతున్న సిపిఎం, ఐద్వా నాయకులు

ప్రజాశక్తి-విశాఖపట్నం : పెరుగుతున్న నిత్యావసర ధరలపై పూర్ణ మార్కెట్‌లోని దుర్గాలమ్మ గుడి వద్ద సిపిఎం, ఐద్వా జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యాన వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు ఎం.సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఎం.అన్నపూర్ణ మాట్లాడుతూ, ఇప్పటికే గ్యాస్, విద్యుత్, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. దానికి తోడు ఇటీవల కాలంలో టమోటాలు రూ.160, అల్లం, పచ్చిమిర్చి తదితరాల ధరలు కూడా ఆకాశానికి అంటుతున్నాయని తెలిపారు. షాపుల్లో పనిచేసే అసంఘటిత కార్మికులకు జీతాలు పెరగడం లేదన్నారు. పాఠశాలలకు ఫీజులు చెల్లించేందుకు సతమతమవుతున్న తరుణంలో నిత్యవసర ధరలు విపరీతంగా పెరుగుతన్నాయన్నారు. మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్, జగదాంబ జోన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి

మిగతా 2లో..

సమస్యలు పరిష్కరించాల్సిందే... గంగవరం పోర్టు కార్మికుల ధర్నా

▶ వార్త మెయిన్ 3లో..

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని ధర్నా

▶ వార్త మెయిన్ 2లో..

సాయిరాం కాలనీలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

▶ వార్త 3లో..

'జగనన్నకు చెబుదాం' అర్జీలను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్పందన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 289 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, డిఆర్ఒ శ్రీనివాసమూర్తి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

డయల్ యువర్ మేయర్‌కు 11, జగనన్నకు చెబుదాం 116 వినతులు

డయల్ యువర్ మేయర్‌కు 11, జగనన్నకు చెబుదాం (స్పందన)కు 116 ఆర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఆమె డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమాలను నిర్వహించారు.

భూములు కోల్పోయిన దళితులకు ఇళ్లు ఇవ్వాలి

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న పేద, దళిత రైతులు

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : కొమ్మాది, బక్కన్నపాలెం, రేవళ్ళపాలెం గ్రామాల్లో భూములు కోల్పోయిన పేదలందరికీ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, డి.అప్పలరాజు మాట్లాడుతూ, జివిఎంసి 6వ వార్డు పరిధి కొమ్మాది, బక్కన్నపాలెం, రేవళ్ళపాలెం గ్రామాల్లోని పేద, దళిత రైతులకు 1978లో ఇందిరా గాంధీ ప్రభుత్వం కుటుంబానికి ఎకరం చొప్పున 80 కుటుంబాలకు వ్యవసాయ భూములు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం రైతులకు తెలియకుండానే వారి భూములను నవోదయ స్కూలు, వికలాంగుల ఐటిఐ, పట్టుపురుగుల పరిశ్రమ, పోలీస్ శిక్షణా కేంద్రం వంటి నిర్మాణాలకు తీసుకుందన్నారు. ఈ మధ్య కాలంలో జూనియర్ కాలేజీ నిర్మాణం చేపట్టినప్పుడు ఆ గ్రామాల రైతులందరూ ఆ ప్రాంతానికి చేరుకొని తమ భూములకు ప్రత్యామ్నాయం చూపాలని ఆందోళన చేశారని తెలిపారు. అప్పటి మంత్రి గంటా శ్రీనివాసరావు, భూములకు ప్రత్యామ్నాయంగా హుదూద్ సందర్భంగా ఇళ్ళు కొల్పోయిన వారికి "సినిమా ఇండ్రస్టీ"వారు నిర్మిస్తున్న ఇళ్ళల్లో వారికి కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఇంతవరకు హామీ నెరవేరలేదన్నారు. బాధితులందరూ హైకోర్టు ఆశ్రయించగా, వీరందరికీ ఇళ్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినా అమలు చేయలేదన్నారు. గత సంవత్సరం హౌసింగ్ పీడీ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలపగా వారంలో రోజుల్లో విచారణ జరిపి ఇళ్లు కేటాయిస్తామని హౌసింగ్ అధికారులు హామీ ఇచ్చి ఏడాది గడిచినా, ఇంతవరకూ కేటాయించలేదన్నారు. రెవెన్యూ అధికారులు ఆ గ్రామాల్లో పర్యటించి బాధితుల జాబితాను తయారుచేసినా ఇంతవరకు ఇళ్ళు కేటాయించకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ మేరకు స్పందనలో కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాలో సియ్యాద్రి పైడితల్లి, అప్పలరాజు, వెంకయ్యమ్మ, బంగారమ్మ, నరసయమ్మ, దేవుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

స్థాయి సంఘం అభ్యర్థుల ఖరారు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి స్థాయి సంఘ సభ్యులను ఎన్నుకునేందుకు వైసిపి అభ్యర్థులను ప్రకటించినట్లు మేయర్ గొలగాని హరివెంకట కుమారి తెలిపారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వైసిపి తరుపున స్టాండింగ్ కమిటీ అభ్యర్థులను ప్రకటించారని పేర్కొన్నారు. ఒకటవ వార్డు అక్రమాని పద్మ, 23వ వార్డు గుడ్ల విజయసాయి, 29వ వార్డు ఊరుకోటి నారాయణ, 41వ వార్డు కోడిగుడ్ల పూర్ణిమ, 47వ వార్డు కె.కామేశ్వరి, 54వ వార్డు చల్లా రజని, 62వ వార్డు బి.లక్ష్మణరావు, 73వ వార్డు భూపతిరాజు సుజాత, 77వ వార్డు బి.సూర్యకుమారి, 81వ వార్డు పీలా లక్ష్మీసౌజన్యలను పార్టీ తరుపున మంత్రి అమర్‌నాథ్ ఎంపిక చేసినట్లు వివరించారు. అనంతరం అభ్యర్థులు జివిఎంసి అదనపు కమిషనర్‌ను కలిసి నామినేషన్ పత్రాలను అందించారు.

కెకె.రాజును సన్మానిస్తున్న జెసిఐ వైజాగ్ యువ ప్రతినిధులు

జెసిఐ మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : అక్కయ్యపాలెం జగ్గరావు బ్రిడ్జి వద్ద ఉన్న 26వ వార్డు సచివాలయ కార్యాలయ ప్రాంగణంలో జెసిఐ వైజాగ్ యువ ఆధ్వర్యాన సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం పట్ల వైసిపి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విలేజ్ క్లినిక్‌ల ద్వారా వైద్యాన్ని ప్రజల చెంతకు తీసుకువెళ్లిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కడపలో పది రూపాయల డాక్టరుగా పేరొందిన డాక్టర్ నూరిపరివాన్ విశాఖ విచ్చేసి సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ వైద్య శిబిరంలో 200 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పినాకిల్ హాస్పిటల్ వైద్య బృందం బీపీ, సుగర్, వీ డెంటల్ హాస్పిటల్ వైద్యులు దంత పరీక్షలు, మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు చేసి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. శిబిరంలో సేవలు అందించిన జెసిఐ వైజాగ్ యువ ప్రెసిడెంట్ కె.ప్రమోద్ కుమార్, డాక్టర్ నూరిపరివాన్, డాక్టర్ ఫరూఖ్, వీ డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ కెఎం.కె.రమేష్, సురేష్, శంకర, రిషిక, హరిబాబు, ధనలక్ష్మిలను పలువురు అభినందించారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించండి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అన్ని తరగతుల ప్రజలు ఉద్యమించాలని సిఐటియు గోపాలపట్నం జోన్ కార్యదర్శి బి.వెంకటరావు విజ్ఞప్తి చేశారు. స్టీల్‌ప్లాంట్ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక ప్రజాసంఘాల జెఎసి చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 830వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాలన్నారు. దీక్షల్లో సిఐటియు గోపాలపట్నం జోన్ నాయకులు పి.సత్యనారాయణ, పి.శంకరరావు, వి.మాధవరావు, డి.అప్పలనాయుడు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాబ్‌ల రోడ్డు ట్యాక్స్ రద్దు చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : మ్యాక్సీ క్యాబ్స్, లగేజీ వాహనాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా విధించిన రోడ్డు ట్యాక్స్‌ను రద్దుచేయాలని విశాఖ జిల్లా మోటార్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యాన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రహిమాన్ మాట్లాడుతూ, రోడ్డు ట్యాక్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో పెంచడం దుర్మార్గమన్నారు. పెంచిన రోడ్ టాక్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పెన్షన్ విడుదల చేయాలి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : తమ పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయాల సంస్థ పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.మల్లేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరుతూ సోమవారం బహిరంగ లేఖ రాశారు.

సవరణ

ది.09-07-2023వ తేదీన ప్రజాశక్తి విశాఖపట్నం 2వ పేజీలో ప్రచురించబడిన కె.శ్రీనివాసరావు, బి.శ్రీనివాస్ గార్ల 4వ జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టు కాకినాడ 2 నోటీసులలో ఐ.ఎ.నెం.1107/2022, ఓ.ఎస్.నెం.651/2022 అని పొరపాటుగా ప్రచురించబడినది. దానికి బదులుగా ఐ.ఎ.నెం.651/2022, ఓ.ఎస్.నెం.1107/2022 అని 2 కోర్టు నోటీసులలో సరిచేసి చదువుకొనగలరు.

ఇట్లు
కె.శ్రీనివాసరావు
బి.శ్రీనివాస్, అడ్వకేట్స్, కాకినాడ.

మొదటి పేజీ తరువాయి..

ఇక సమరమే!

రకరకాల పనులు అప్పగిస్తూ, మరోవైపు పిల్లలు తక్కువున్నారని కేంద్రాలను విలీనం చేస్తున్నారని తెలిపారు. అవినీతి, భూకబ్జాలను వదిలేసి పేదలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు పెంచి, బాధించడం విచారకమన్నారు.

ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి మాట్లాడుతూ అంగన్‌వాడీల సేవలకు గుర్తింపుగా కనీస వేతనం రూ.25వేలు ఇవ్వాలన్నారు. ఐసిడిఎస్‌పై శ్వేతపత్రం విడుదలచేయాలన్నారు. మధ్యాహ్నభోజన కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.వరలక్ష్మి మాట్లాడుతూ, స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే జగన్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ, అంగన్‌వాడీలకు ఐదువేల వేతనం చాలన్న కలెక్టర్ తన మాటను వెనక్కుతీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మాతా,శిశుమరణాలు తగ్గడానికి అంగన్‌వాడీలు అందిస్తున్న సేవలు కారణమన్న వాస్తవాన్ని గుర్తెరిగి వేతనాలు, సదుపాయాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు డిడి వరలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, కోశాధికారి వివి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు దేముడునాయుడు, సోమినాయుడు, ఎపి కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.బాలకృష్ణ, ఎపి రైతు సంఘం జిల్లా కోశాధికారి జి.నాయినిబాబు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఎం.దుర్గారాణి, కోశాధికారి వివి రమణమ్మ, ప్రాజెక్టు నాయకులు కె.రామలక్ష్మి, బి.సుబ్బలక్ష్మి, ఎస్.సత్యవేణి, వి.సామ్రాజ్యం, మంగ, కె.ఉమారమణమ్మ, కె.కాసులమ్మ, రమణి, జానకి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధర్నా శిబిరాన్ని పీడీ సందర్శన

కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన మహాధర్నా శిబిరం వద్దకు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఉషారాణి వచ్చారు. అంగన్‌వాడీల సమస్యలను అడిగితెలుసుకున్నారు. నాడు-నేడు బాధ్యతల నుంచి అంగన్‌వాడీలను తప్పించాలని, నాణ్యమైన యూనిఫాం ఇవ్వాలని, ప్రమోషన్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని, ఖాళీలు భర్తీ చేయాలని, టిఎ, డిఎ బకాయిలు చెల్లించాలని, వేతనాలు పెంచాలని తదితర సమస్యలను పీడీ దృష్టికి నాగేషు తీసుకెళ్లారు. దీనిపై పీడీ స్పందిస్తూ తన పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

మండుటెండలో అంగన్‌వాడీల ధర్నా

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ 36 గంటల మహాధర్నాకు జిల్లా నలుమూలల నుంచి అంగన్‌వాడీలు వచ్చారు. మధ్యాహ్న భోజనాలు వెంటతీసుకొని వచ్చారు. రాత్రిపూట వంటావార్పు నిర్వహించారు.

అనకాపల్లి కలెక్టరేట్ వద్ద దీక్షలో రాత్రి పడుకున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలి

కలెక్టరేట్ : పాదయాత్ర సందర్భంగా అంగన్‌వాడీలకు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఎపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం 36 గంటల దీక్షను జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రారంభించారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ నేటికీ నెరవేర్చనందుకు నిరసనగా నల్ల చీరలు ధరించి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ వచ్చి దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షను సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాస్, ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ వర్కర్లను,హెల్పర్లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కన్నా రూ.1000 అదనంగా వేతనం ఇస్తానన్న హామీ నేటికి నెరవేరకపోవడం అంగన్‌వాడీల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యమో అర్థమౌతుందన్నారు. వేతనాలు పెంచక, గ్యాస్ ఇవ్వక, టిఎ, డిఎ బిల్లులు కూడా ఇవ్వకుండ పని భారం మాత్రం విపరీతంగా పెంచడం బానిసత్వమన్నారు.

రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్, 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్రేడ్-2 సూపర్‌వైజర్ పోస్టుల వయోపరిమితిని తొలగించాలని, 2022లో పరీక్ష రాసి పెండింగ్‌లో వున్న 164 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హెల్పర్స్ ప్రమోషన్లలో వయో పరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని, సంక్షేమ పథకాలను అమలు చేయాలని, అనవసరమైన యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు కె.బృంద, పి.మణి, వై.తులసి, ఎల్.దేవి, ఆర్.శోభారాణి, కె.పద్మావతి, ఆర్.నాగేశ్వరి, ఎం.వెంకటలక్ష్మి, బి.భవాని, వై.శ్రీదేవి, నూకరత్నం, బి.ఈశ్వరమ్మ, పావవేణి, ఎ.సత్య, ఎల్.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి దీక్షలో రాత్రి పడుకున్న అంగన్‌వాడీలు

ధరలపై వినూత్న నిరసన

మొదటిపేజీ తరువాయి..

చంద్రమౌళి మాట్లాడుతూ, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.నరసింహారావు, డివైఎఫ్ఐ నాయకులు గణేష్, సంతోష్ కుమార్, మెడికల్ రిప్రజెంటేటివ్ నాయకులు కళాధర్, పుష్పవతి, పద్మ, ముఠా కళాసీ యూనియన్ నాయకులు పైడిరాజు, శ్రీనివాసు పాల్గొన్నారు.

గొర్రె పిల్లల పెంపక కేంద్రానికి స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : విశాఖ జిల్లాలో గొర్రె పిల్లల పెంపక కేంద్రం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల అభివృద్ధి ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జి.ప్రకాశ్ యాదవ్ సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునకు ఆయన చాంబర్‌లో వినతిపత్రం సమర్పించారు. స్థలం కేటాయిస్తే ఫెడరేషన్ ద్వారా మేలురకపు విత్తన పొట్టేలు అభివృద్ధి చేసి పెంపకందారులకు సరఫరా చేయడం ద్వారా రైతులు అధిక మాంసోత్పత్తి పొందవచ్చన్నారు.

పెంపకందారుల ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఉమ్మడి విశాఖ జిల్లా గొర్రెలు మేకలు పెంపకం దారుల సంఘం చైర్మన్ గంటా శ్రీరామ్, పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ ఎవి.కృష్ణారావు, తూర్పు గోదావరి జిల్లా చైర్మన్ డివివి.సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE III ADDL. CHIEF METROPOLITAN MAGISTRATE AT: GAJUWAKA C.C.482/2018

Between:
M/s. Shriram City Union Finanace Ltd, Gajuwaka Branch, Rep by its Senior Office Assistant Sri K. Jagadeeswara Rao ....Complainant
And:
Chinthaparthi Srinivasa Rao ...Accused

NOTICE

To,
The Accused :
Chinthaparthi Srinivasa Rao, S/o. Raja Rao, Hindu, R/at D.No.58-19-7/2, Jaibeem Street, Butchiraju Palem, NAD Junction, Visakhapatnam District.

Please take notice that the above named Complainant filed the above C.C against you under Section 138 of NI Act., and the matter stands posted 21-07-2023 for your appearance. You are hereby required to apper before the Hon'ble Court either in person or through duly instructed Advocate 21-07-2023 at 10:30 A:M in the above Hon'ble Court to answer all material questions, failing which the matter will heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
K.S.N. MURTHY,
Advocate
Gajuwaka, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE III ADDL. CHIEF METROPOLITAN MAGISTRATE AT: GAJUWAKA C.C.257/2018

Between:
M/s. Shriram City Union Finanace Ltd, Gajuwaka Branch, Rep by its Senior Office Assistant Sri K. Jagadeeswara Rao ....Complainant
And:
Joga Ajay Kumar ...Accused

NOTICE

To,
The Accused :
Joga Ajay Kumar, S/o. Ananda Rao, Hindu, R/at D.No.48-2-11/4, Srinagar, Ramatalkies, Akkayyapalem, Visakhapatnam

Please take notice that the above named Complainant filed the above C.C against you under Section 138 of NI Act., and the matter stands posted 21-07-2023 for your appearance. You are hereby required to apper before the Hon'ble Court either in person or through duly instructed Advocate 21-07-2023 at 10:30 A:M in the above Hon'ble Court to answer all material questions, failing which the matter will heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
K.S.N. MURTHY,
Advocate
Gajuwaka, Visakhapatnam.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM O.S. 6/2012

Between:
Smt. Mallika Sultana, Rep. by her husband's elder brother and G.P.A. Holder Sri Md. Sanavullah & another ...Plaintiffs
And:
M/s. The Godavary Chemical Equipment and Enterprises, a Regd. Partnership firm Rep. by its Managing Partner: Sri Bhogavalli Narasimha Murthy & 2 others ...Defendants

SUMMONS To,
D-4: Mrs. Bhogavalli Veera Venkata Ratnam, W/o.Late Narasimha Murthy, R/o.SPAI-132, Autonagar, Visakhapatnam-12.
D-5: Smt. Ineni Sai Sree, W/o. Ineni Srinivasa Rao, R/o.# 6-19-4/2, East Point Colony, China Waltair,Visakhapatnam-17.
D-6: Smt. Pulapa Vani Sree, W/o.Vamsidhar Pulapa, R/o. SPAI-132, Autonagar, Visakhapatnam-12.
D-7: Sri Raja Ramesh Bhogavally, S/o. Late Narasimha Murthy, Rest-do-

Please take notice that the above suit was filed by the plaintiffs against you and the same stands posted to 18-07-2023 for your appearance. Therefore, you are hereby summoned to appear in the above Court either in person or through an Advocate on 18-07-2023 at 10:30 A.M in default of your appearance on that day, the matter will be determined in your absence.
G. RAMA CHANDRA RAJU,
Advocate, Visakhapatnam-2,
Cell: 9440334813.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM I.P.26/2023

Between:
Maddula Venkata Rao, S/o. Rama Rao, Hindu, aged about 34 years, Business, D.No. 53-16-63, Maddilapalem Rajana Veedhi, Near Jyothi Narisimham Home, Visakhapatnam. ...Petitioner
And:
Surada Nukaratnam & 6 others ...Respondents

GENERAL NOTICE

The public are hereby informed that the above petitioner filed the above I.P.No.26/2023 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court, at Visakhapatnam to declare him as an insolvent and the matter stands posted to 31-07-2023 for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on 31-07-2023 either in person or through an Advocate at 10:30 A.M.
(By the Order of the Hon'ble II Addl. Senior Civil Judge Court, At Visakhapatnam)
P. JANARDHANA RAO
Advocate
D.No.2-7-23, Sector-9, MVP Colony, Visakhapatnam.

ప్రకృతి వ్యవసాయ పంటలకు గిరాకీ

ప్రజాశక్తి - ఆనందపురం : ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించే ఆరోగ్యకరమైన పంటలకు మంచి గిరాకీ ఉంటుందని ప్రకృతి వ్యవసాయ రీజనల్ అధికారి కృష్ణారావు అన్నారు. సోమవారం పాలవలస గ్రామంలో కంపోస్ట్ బ్లాక్‌ను రీజనల్, జిల్లా అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా మద్ది లక్ష్మి అనే మహిళా రైతు పొలాన్ని సందర్శించి ద్రవ జీవామృతం పారించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ కోసం సలహాలు, సూచనలు చేశారు. బంగారమ్మ అనే మహిళారైతు పండించే బొప్పాయి తోటను పరిశీలించి బొప్పాయిలో ఎర పంటలు, అంతర పంటలు, కంచె పంటలు వేయాలని సూచించారు. ప్రాజెక్ట్ జిల్లా మేనేజర్ మోహనరావు రామయ్యమ్మ పొలంలో ద్రవజీవామృతం తయారీకి సిమెంట్ సంద ఏర్పాటును పరిశీలించారు. అసోసియేట్ చక్రవర్తి, యూనిట్ ఇన్‌చార్జి రామారావు, ఎస్.నాగమణి, సాయిలక్ష్మి పాల్గొన్నారు

నవధాన్యాల సాగుపై అవగాహన

ప్రజాశక్తి -తగరపువలస : కమ్యూనిటీ మేనేజ్ నేచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో భీమిలి మండలం, దాకమర్రిలో సోమవారం నవ ధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. తొలకరికి ముందు పచ్చి నవధాన్యాలు చల్లితే భూమి సారవంతమౌతుందని ప్రకృతి వ్యవసాయ కేంద్రం ప్రాంతీయ అధికారులు ప్రకాష్, హేమ సుందర్ తెలిపారు. బీజామృతంతో విత్తనశుద్ధి చేస్తే అధిక దిగుబడులు వస్తాయని వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం అసోసియేట్ బి శ్రీనివాస చక్రవర్తి,సర్పంచ్ చెల్లూరి పైడపడు, ఎంపిటిసి నగేష్‌బాబు, ఐసిఆర్‌పిఎస్‌లు మేరీ, కాంతారావు, యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటరమణ పాల్గొన్నారు

రెండవ విజయరామరాజుకు ఘననివాళి

ప్రజాశక్తి -పద్మనాభం : రెండు శతాబ్దాల క్రితం ఈస్ట్‌ఇండియా కంపెనీ బ్రిటీష్ సేనలతో దేశంలోనే మొట్టమొదటిసారి తిరుగుబాటు చేసి అమరులైన విజయనగరం మహారాజు, రెండవ విజయరామరాజు సంస్మరణ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని రెండు విజయరామరాజు సమాధి వద్ద మాజీ ఎమ్మెల్యే అప్పల నరసింహరాజు ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. టిడిపి మండల అధ్యక్షులు కె.రమణ, జి. ప్రసాద్ పలువురు నేతలు పాల్గొన్నారు.

గతుకుల రోడ్డు పునర్నిర్మాణం

ప్రజాశక్తి-పిఎం పాలెం: ఇటీవల వర్షాలకు గతుకులమయమైన ఆరో వార్డు రేవళ్ళ పాలెం సమీపంలో రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. జగనన్న సురక్షలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా, వెంటనే అధికారులను ఆదేశించి, పాడైన రోడ్డు పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టారనివైసిపి నేత పిళ్లా రమణ బాబు తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణలో నిర్వాసిత 32 కుటుంబాలకు న్యాయం చేస్తామన్నారు. రోడ్డు మరమ్మతులపై ఎమ్మెల్యే శ్రీనివాసరావు, వార్డుకార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మిప్రియాంక, భీమిలి ఇన్‌ఛార్జి ఎం.మహేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 51వ వార్డు వెంకటేశ్వరస్వామి ఆలయం వెనక రూ.16లక్షలతో దోబీఘాట్, చిట్టిబాబు కాలనీలో రూ.39లక్షలతో ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్, రాజీవ్‌నగర్‌లో రూ.19లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె.రాజు సోమవారం శంకుస్థాపన చేశారు. .కార్యక్రమంలో జివిఎంసి డిఇఇ భరణి, వార్డు నేతలు, డైరెక్టర్లు పైడి శ్రీను, డి.రమేష్, పైడి ప్రతాప్, రత్నం, వరలక్ష్మి, రాజేశ్వరరావు, శ్యామ్, గణేష్, రాణి, వినోద్, ధర్మేంద్ర, త్రినాథ్, రమణ, ఎల్లాజీ పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి -తగరపువలస: నిర్ణీత గడువులోగా ప్రాధాన్యతా క్రమంలో విద్యుత్ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ ఎల్ మహేంద్రనాథ్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సోమవారం చిట్టివలస విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో మూడవ జోన్ డిఇఇ ఎ. శ్రీనివాసరావు, భీమిలి ఎడి, రమేష్, ట్రాన్స్‌కో ఎఇలు బి.రవి, రాము, శేఖరయ్య పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి -సీతమ్మధార : ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష పథకం దోహదపడుతోందని, ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ సూచించారు. సోమవారం 25 వార్డులో నిర్వహించిన జగనన్న సురక్షలో వైసిపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజుతో కలిసి పలువురికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా శతశాతం ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించడంతోపాటు, సమస్యలేమైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 1269 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. జివిఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, స్థానిక కార్పొరేటర్ సారిపల్లి గోవిందు, జెడ్‌సి వై విజయలక్ష్మి, ఎపిడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సీతమ్మధార :జివిఎంసి 45వ వార్డు వాసుదేవనగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలోఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కెకె.రాజు పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. వార్డు వైసిపి అధ్యక్షులు పైడి రమణ, జెడ్‌సి ఆర్‌జివి కృష్ణ, డిటి త్రినాధరావు, ఎపిడి

సర్టిఫికెట్లను ఇస్తున్న జివిఎంసి కమిషనర్, పక్కనే కెకె.రాజు

పద్మావతి, హరిపట్నాయక్, ఎం.రామారావు, బి.రామారావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఆరిలోవ : 9వ వార్డు పరిధి కొండవాలు ప్రాంతమైన సంజయ్ గాంధీ కాలనీ, 27వ సచివాలయం వద్ద వార్డు కార్పొరేటర్ కోరుకొండ స్వాతిదాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్షలో వైసిపి తూర్పు సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పాల్గొని లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌సి కనకమహాలక్ష్మి, ఎఇ అప్పాజీ, వైసిపి నేత మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

భద్రతా విభాగాధిపతిని కలిసిన ఇంటక్ నేతలు

ప్రజాశక్తి-ఉక్కునగరం :విశాఖ స్టీల్‌ప్లాంట్ భద్రతా విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన డి.రామ్‌ప్రసాద్‌తో ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ నేతృత్వంలో నాయకులు సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విభాగాధిపతి మాట్లాడుతూ ప్లాంట్, కార్మికుల భద్రతకు విశేష చర్యలు తీసుకున్నామన్నారు. ప్లాంట్ ప్రగతికి ప్రతిఒక్కరూ సహకారం అందించాలని, ప్రమాద రహితప్లాంట్‌గా మార్చే దిశగా ముదుకు సాగాలన్నారు. ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ కార్మికుల భద్రతపై పలు విషయాలను చర్చించి, సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్ర రావు, నాయకులు కారు రమణ, కొవిరి అవతారం, బిఎంకె.నాయక్, ఎస్ఎ.నాయుడు, ఎస్ఎస్.రెడ్డి మంత్రి గోపినారాయణ, గోపిశెట్టి వెంకటరావు, మహాలక్ష్మి నాయుడు, బి.వరహాలబాబు, గంగవరం గోపి, డి.సాహూ, సత్యారావు, ఎంఎస్ఆర్.ప్రసాద్, మొల్లి ఈశ్వరరావు మింది దేముడు, రమేష్‌కుమార్, పల్లం గోపి, మొల్లి అప్పారావు, జి.స్వామినాధం పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలపై వాలంటీర్ల నిరసన

వాలంటీర్ల నిరసన ర్యాలీలో పాల్గొన్న కెకె.రాజు, నేతలు

ప్రజాశక్తి - సీతమ్మధార : వాలంటీర్ల వ్యవస్థపై జనసేనాని అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తాటిచెట్లపాలెం జంక్షన్ వద్ద ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు .ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. సేవల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిన వాలంటీర్లపై పవన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు ఆళ్ల లీలావతి శ్రీనివాస్, ఉష్మశ్రీ, కంటిపాము కామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్, చల్లా రజిని ఈశ్వరరావు, కెవిఎన్ శశికళ, డైరెక్టర్లు, రాయుడు శ్రీను,ఎన్ రవికుమార్, రత్నాకర్, నూకరాజు, ఐ.రవికుమార్, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, పైడి రమణ, దుప్పలపూడి శ్రీను, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, పేడాడ రమణకుమారి పాల్గొన్నారు.

గోపాలపట్నం : వాలంటీర్లను దేశద్రోహులుగా జనసేనాని పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారంటూ గోపాలపట్నం పోలీస్‌స్టేషన్ సమీపంలో వైసిపి శ్రేణులు, వాలంటీర్లు ధర్నా చేశారు. పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి నేతలు గునిశెట్టి శ్రీనివాసరావు, గొర్ల అప్పలస్వామి నాయుడు, నమ్మి శ్రీను, బురెడ్డి గోపి, చుక్కా ప్రసాద్ రెడ్డి, ఐతమ్ శెట్టి గోపి పాల్గొన్నారు

ఆనందపురం: వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక వైసిపి నేతలు, వాలంటీర్లు తహశీల్దార్ లోకవరపు రామారావుకు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్యాంసుందర్‌కు ఫిర్యాదు చేశారు. వాలంటీర్ల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన పవన్‌కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. సచివాలయం నుంచి మండల కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ వరకు నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ఎంపిపి పాండ్రంగి శ్రీను మండల ఉపాధ్యక్షులు కోరాడ ముసలినాయుడు రౌతు వెంకటరావు శినగం దామోదరరావు పాల్గొన్నారు.

పద్మనాభం : యునిసెఫ్ లాంటి అంతర్జాతీయ సంస్థల ప్రశంసలు అందుకున్న వాలంటీర్ల వ్యవస్థలను పవన్ కల్యాణ్ అవమానకరంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ పద్మనాభం జంక్షన్‌లో వాలంటీర్లు నిరసన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని పవన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

సాయిరాం కాలనీలో అంబేద్కర్ విగ్రహ ధ్వంసం

ప్రజాశక్తి- పిఎం పాలెం : ఐదో వార్డు సాయిరాం కాలనీలోని అంబేద్కర్ విగ్రహం తల భాగాన్ని ఆదివారం రాత్రి ధ్వంసం చేసిన సంఘటనతో మధురవాడ ప్రాంతంలో పెద్ద ఎత్తున అలజడి రేగింది. ఘటనపై దళితసంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పిఎం పాలెం ఇన్స్పెక్టర్ సిఐ నారాయణరావు, ఎస్ఐ సునీత సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. స్థానికంగా ఉంటున్న ఇద్దరు యువకులు మద్యం మత్తులో ఈ చర్యలకు పాల్పడి ఉంటారని స్థానికుల సమాచారంతో అనుమానితులను అదుపులోకి తీసుకునిపోలీసులు విచారణ చేపడుతున్నారు. భీమిలి నియోజకవర్గ వైసిపి ఎస్‌సి సెల్ ఇంచార్జ్ సియ్యద్రి కనకరాజు దళిత సంఘాల నాయకులతో సంఘటనా స్థలానికి చేరుకొని నిరసన చేపట్టారు. సమస్యను ఎమ్మెల్యే ముత్తంశెట్టి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాలతో దళిత సంఘాల ఆధ్వర్యంలో ధ్వంసమైన పాత విగ్రహాన్ని తొలగించి అదే స్థానంలో సోమవారం సాయంత్రానికి మరో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సంఘటనాస్థలిని టిడిపి నేతలతో భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు సంఘటన స్థలానికి చేరుకుని ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి -తగరపువలస : చదువులో తీవ్ర ఒత్తిడికి గురైన బిఫార్మసీ విద్యార్థిని ఫ్యాన్ హుక్కుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం భీమిలి మండలం దాకమర్రిలోని ప్రైవేట్ కళాశాల హాస్టల్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ జి హరీష్ కథనం ప్రకారం, మన్యం పార్వతీపురం జిల్లా, కొత్తవలసకు చెందిన వివాహిత గవర అంజిలి (18) దాకమర్రి ప్రైవేట్ కళాశాల హాస్టల్‌లో ఉంటూ బి ఫార్మసీ చదువుతోంది. ఆదివారం హాస్టల్ గదిలో ఫ్యాన్ హుక్కుకు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. చదువులో అధిక ఒత్తిడికి గురై తన కుమార్తె ఆత్మహత్య చేసుకున్నట్లుతండ్రి భాస్కరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ హరీష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు

ఆక్రమిత ప్రభుత్వ స్థలం స్వాధీనం

ప్రజాశక్తి -ఆనందపురం: ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవని తహశీల్దార్ లోకవరపు రామారావు హెచ్చరించారు. సోమవారం తహశీల్దార్ ఆదేశాలతో ఆనందపురం బాలికల వసతి గృహం సమీపంలో అక్రమంగా వేసిన రేకుల షెడ్డును ప్రొక్లెయినర్‌తో విఆర్ఓ అప్పలరాజు ఆధ్వర్యంలో తొలగించారు. హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

బెల్ట్ షాపు నిర్వాహకులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-పెందుర్తి : గతంలో గ్రామాల్లో అనధికారంగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహించిన 19మందికి సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ బెల్ట్‌షాప్ నిర్వాహకులు 19 గుర్తించి, వారితో సమావేశం నిర్వహించామన్నారు. మళ్లీ అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తే 109, 110 సెక్షన్ల ప్రకారం కేసునమోదు చేసి, రూ.50వేల వరకు జరిమానా విధిస్తామన్నారు. కోర్టులో ఆరు నెలలు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. బెల్ట్‌షాప్ నిర్వాహకులందరినీ తహశీల్దార్ వద్ద బైండోవర్ చేశారు.

వేతన బకాయి చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి -మునగాడ : బ్రిడ్జి అండ్ రూఫ్ కార్మికుల వేతన బకాయిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హెచ్‌పిసిఎల్ గేటు వద్ద ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు బొగవిల్లి నాగభూషణం, మంత్రి.రాజశేఖర్ మాట్లాడుతూ, హెచ్‌పిసిఎల్ విస్తరణ తర్వాత ఉత్పత్తి పెరిగినా, కార్మికులకు సక్రమంగా వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీలో పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఒడిశా, బీహార్ తదితర రాష్ట్రాలకు చెందిన మూడు వందల మంది అసంఘటిత కార్మికులు పనిచేస్తున్నారని, వారికి ఏడాదిగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు.ఆందోళన తర్వాత యాజమాన్యంతో చర్చలు జరుపగా,ఈ నెల 14న మేనెల, జూన్ నెలలో సగం జీతాన్ని చెల్లిస్తామని, మిగిలిన వేతనాన్ని ఈ నెల 20న చెల్లిస్తామని హామీ ఇచ్చారని కార్మికసంఘం నేతలు వెల్లడించారు. దీంతో ఆందోళన విరమించారు.

గురుకులంలో సమస్యలపై ఆగ్రహం

ప్రజాశక్తి- పెందుర్తి : మండలంలోని మేఘాద్రి గురుకులంలో సమస్యలపై ఫుడ్ కమిటీ సభ్యులు బి.కాంతారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గురుకులాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు అనంతరం గురుకులంలో వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ గురుకులంలో అనేక సమస్యలున్నాయని విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పరిశీలనకు వచ్చామన్నారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని, ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదని, మెనూకు సంబంధిత సమస్యలున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో ఇంటక్ విజయం

ప్రజాశక్తి -ములగాడ: హిందుస్థాన్ షిప్‌యార్డు వర్కర్స్ కోపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో ఐఎన్‌టియుసి విజయం సాధించింది. ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో 294 మంది సభ్యులకుగాను, 289 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 31 మంది పోటీ పడగా, ఎన్నికల అధికారి జానకిరామ్ పర్యవేక్షణలోఎన్నికలు ప్రశాంతంగా జరిగి, ఇంటక్ విజయం సాధించింది.

గంగవరం పోర్టు కార్మికుల వినూత్న నిరసన

ఏడో రోజుకు చేరిన నిరవధిక దీక్షల్లో అర్ధనగ్న ప్రదర్శన

నిరసన దీక్షల్లో అర్ధనగ్న ప్రదర్శనలో కార్మికులు

ప్రజాశక్తి -గాజువాక : ఆదానీ గంగవరం పోర్టు దరి గాంధీ విగ్రహం జంక్షన్ వద్ద కార్మికులు చేపడుతున్న నిరవధిక నిరసన దీక్షలు సోమవారం ఏడో రోజుకు చేరుకున్నారు. దీక్షాశిబిరంలో కార్మికులు అర్ధనగ్నంగా వినూత్న నిరసన తెలిపారు.దీక్షా శిబిరాన్ని సందర్శించిన తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, కలెక్టర్ చెబుతున్నా వినకుండా, కార్మికుల పట్ల పోర్టు యాజమాన్యం మొండివైఖరి ప్రదర్శిస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కలుగజేసుకొని యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి నిర్వాసిత కార్మికులకు వేతన సమస్య పరిష్కరించాలని కోరారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, కనీస వేతనం రూ.36వేలకు పెంచాలని కోరారు. లేకుంటే జరిగే పరిణామాలకు యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. గంగవరం పోర్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధానకార్యదర్శి నొల్లి తాతారావు మాట్లాడుతూ, ఉద్యమాన్ని చీల్చేందుకు పోర్టు యాజమాన్యం అడ్డదారులు తొక్కుతోందని, దిబ్బపాలెం, శ్రీనగర్ నుంచి ఇద్దరు కార్మికులను విధులకు హాజరయ్యేలా చేసిందన్నారు.పోర్టు యాజమాన్యం కుయుక్తులు, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా . మంగళవారం ఉదయం 10 గంటలన ండి పాత గాజువాక జంక్షన్‌లోకార్మికులంతా భిక్షాటనతో నిరసన చేస్తారన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పాండే, స్టీల్ ప్లాంట్ పోరాట కమిటీ చైర్మన్ ఓబులేసు, స్టీల్ ప్లాంట్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, సిఐటియు స్టీల్ జోన్ ప్రధాన కార్యదర్శి కోవిరి అప్పలరాజు స్టీల్ ప్లాంట్ డివిఆర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డివి రమణ పాల్గొని కార్మికుల పోరాటానికి సంఘీభావాన్ని ప్రకటించారు.కార్యక్రమంలో వాసుపిల్లి ఎల్లాజీ, గంటిపిల్లి అమ్మోరు, మాద అప్పారావు, కదిరి సత్యానందం, పేర్ల నూకరాజు, గంటిపిల్లి లక్ష్మయ్య, నొల్లి స్వామి, కొవిరి అమ్మోరు పాల్గొన్నారు.

యూనియన్ పెడితే విధుల్లోంచి తొలగిస్తారా?

గోపాలపట్నంలో ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

గోపాలపట్నం : ఆదానీ గంగవరం పోర్ట్‌లో యూనియన్ పెట్టారని తొలగించిన అధ్యక్ష కార్యదర్శులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు గోపాలపట్నం డివిజన్ కమిటీ ఉపాధ్యక్షుడు బలివాడ వెంకటరావు డిమాండ్ చేశారు. పోర్టు యాజమాన్యం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సోమవారం గోపాలపట్నం ప్రధాన రహదారిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ యూనియన్ పెడితే పనిలోంచి పీకేస్తారాయని పోర్టు యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ప్రైవేటు సంస్థల్లో కార్మిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆక్షేపించారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్. నర్సింగరావు, ఆర్. నగేష్ పాల్గొన్నారు

రోటరీ క్లబ్ కార్యవర్గ ప్రమాణస్వీకారం

ప్రమాణస్వీకారం చేస్తున్న రోటరీ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి- గాజువాక : స్థానిక సర్దార్ నెస్ట్ దరి ఉత్సవ ఫంక్షన్ హాల్‌లో సోమవారం గాజువాక రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం జరిగింది.అధ్యక్షులుగా ఉమామహేశ్వరరెడ్డి, కార్యదర్శిగా జొన్నలగడ్డ వెంకటగిరి, కోశాధికారిగా ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. రోటరీ క్లబ్ పూర్వ గవర్నర్ ఛాయాదేవి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలను వివరించారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ తిమ్మారెడ్డి విజయప్రకాష్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు సమాజ ఉన్నతికి పాటు పడాలని పిలుపునిచ్చారు. గాజువాక రోటరీ క్లబ్ ఫౌండేషన్ చైర్మన్ వెంకన్నచౌదరి మాట్లాడుతూ గాజువాకలో పర్యావరణంపై దృష్టిపెడతామన్నారు. కొత్త అధ్యక్షులు ఉమామహేశ్వరరెడ్డి, కార్యదర్శి వెంకటగిరి మాట్లాడుతూ రక్తదానం, వైద్య శిబిరాల నిర్వహణతోపాటు పచ్చదనం, ఉపాధి, నైపుణ్యశిక్షణపై కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో ఐలా చైర్మన్ సత్యనారాయణరెడ్డి (రఘు), రవివర్మ, నిర్మల పాల్గొన్నారు.

స్పందనకు ఐదు అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక జివిఎంసి జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఐదు వినతులు వచ్చాయి. జెడ్‌సి బొడ్డేపల్లి రాము పాల్గొని అర్జీలను స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి చెరో రెండు అర్జీలు, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి ఒక అర్జీ వచ్చింది.

మార్కెట్‌లోకి 'హ్యుందాయ్ ఎక్స్‌టర్'

మార్కెట్‌లోకి కారు విడుదల చేస్తున్న సంస్థ సిఇఒ శ్రీనివాస్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : శ్రీ జయలక్ష్మి ఆటోమోటివ్ (లక్ష్మి హ్యుందాయ్) తన స్పోర్టీ ఎంట్రీ ఎస్‌యువి - హ్యుందాయ్ ఎక్స్‌టర్‌ను సోమవారం మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా లక్ష్మి హ్యుందాయ్ సిఇఒ డాక్టర్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా తన విప్లవాత్మక ఉత్పత్తులు, సాంకేతికతలతో పరిశ్రమలో ఎల్లప్పుడూ కొత్త బెంచ్‌మార్క్‌లను సృష్టిస్తోందన్నారు. వినూత్న డిజైన్, తెలివైన సాంకేతికత, అసాధారణమైన పనితీరును హ్యుందాయ్ ఎక్స్‌టెయిర్ ప్రతిబింబిస్తుందని తెలిపారు. దీని ప్రారంభ ధర రూ.5,99,900గా ఉందని ఆయన పేర్కొన్నారు.

కనీస పెన్షన్ సాధనకు మరో పోరాటం

సమావేశంలో మాట్లాడుతున్న నూకరాజు

ప్రజాశక్తి -ములగాడ: నెలసరి కనీస పెన్షన్ రూ.9వేలు, ఇతర సమస్యల పరిష్కారానికి ఇపిఎఫ్ -95 పెన్షనర్లంతా మరోపోరాటానికి సిద్ధం కావాలని పారిశ్రామిక ప్రాంతం పెన్షనర్ సంఘం నేతలు కోరారు. సోమవారం మల్కాపురంలో జోన్ సిఐటియు కార్యాలయంలో సిహెచ్. తమ్మారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంఘం అధ్యక్షులు కె.నూకరాజు మాట్లాడుతూ పెన్షనర్ల డిమాండ్ల సాధనకు దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా ఎంపిలకు మెమోరాండం, ప్రధానికి పోస్టుకార్డు ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె హుస్సేన్ మాట్లాడుతూ, పోస్టుకార్డు ఉద్యమంలో జిల్లా నుంచి రెండు వేల మందికిపైగా పాల్గొనడం అభినందనీయమన్నారు. కోర్టు తీర్పు వల్ల ఈ ఏడాది సెప్టెంబర్ ఒకటికి ముందు ఉద్యోగ విరమణ చేసేవారంతా హయ్యర్ పెన్షన్ పొందే అవకాశం లేదని అసిస్టెంట్ పిఎఫ్ ఆఫీసర్ వీడియో సందేశం పంపారని వివరించారు. ఆర్‌టిసి ఉద్యోగికి రూ.2,500 పెన్షన్ వస్తుందన్న దుష్ప్రచారాన్ని జాతీయ ఉద్యమ కమిటీ ఖండించిందన్నారు.

తాటితూరులో యుద్ధ ప్రాతిపదికన బోర్లు

బోరు ప్లాట్‌ఫాం పరిశీలిస్తున్న ఈశ్వరరావు

ప్రజాశక్తి -తగరపువలస :భీమిలి మండలం, తాటితూరు పంచాయతీలో సర్పంచ్ సిరిగిడి సంతోషి చొరవతో, వార్డు సభ్యులు, అధికారుల సహకారంతో పలు ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన తాగునీటి బోర్లు వేసే ప్రక్రియ చేపడుతున్నారు. తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రాధాన్యతాక్రమంలో బోర్లు వేస్తున్నారు. అప్పారావు కల్లాలు, కన్నయ్య మఠం, ఉండబట కల్లాలు, ఎస్‌సి కాలనీ, కుమ్మరివీధి, గోస్తని అవతల ఉన్న కన్నయ్య కల్లాలు, బి రమణ ఇంటి సమీపంలో, వేముల వారి కల్లాలు వద్ద చెరొక బోరు, కనకలపేటలో రెండు బోర్లు వేస్తున్నట్లు సర్పంచ్ సంతోషి, వైసిపి నాయకులు ఈశ్వరరావు తెలిపారు. రామ మందిరం, వేముల వారి కల్లాలు వద్ద చెరొక సబ్ మెర్సిబుల్ బోర్లు వేస్తున్నట్లు వివరించారు. బోర్లు చుట్టూరా సిమెంట్ ప్లాట్‌ఫాం నిర్మిస్తున్నట్లు తెలిపారు.

కేసుల పరిష్కారంలో విశాఖ టాప్!

హైకోర్టు జడ్జిని సత్కరిస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి- లీగల్ రిపోర్టర్ : కేసుల పరిష్కారంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉందనిఎపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా న్యాయవాదుల సంఘాన్ని అభినందించారు. జిల్లా న్యాయవాదుల సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదులు న్యాయానికి, న్యాయవ్యవస్థకు రెండు చక్రాలు లాంటివారని, అవి సజావుగా నడిస్తేనే, సమాజంలో న్యాయవ్యవస్థకు గౌరవం వస్తుందని అభిప్రాయపడ్డారు. విశాఖపట్నంలో నిర్మితమవుతున్న కోర్టు కాంప్లెక్స్‌ను అతి త్వరలో ప్రారంభించడానికి అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీనియర్లను జూనియర్ న్యాయవాదులు గౌరవించినప్పుడే కేసులు పరిష్కారంలో తగిన సూచనలు వారి నుంచిపొందవచ్చున్నారు. విశాఖపట్నం జిల్లా ప్రధానన్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, బార్ కౌన్సిల్ మెంబర్లు ఎస్ కృష్ణమోహన్, పి.నర్సింగరావు, కోశాధికారి చిగురుపల్లి భాస్కరరావు. పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం జస్టిస్ దుర్గాప్రసాదును సంఘం తరుపున సత్కరించారు.

స్వచ్ఛ పక్వాడా ప్రచార రథం ప్రారంభం

ప్రచార రథాలను ప్రారంభిస్తున్న జివిఎంసి కమిషనర్

ప్రజాశక్తి -ములగాడ : స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో విశాఖ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు జివిఎంసితో కలిసి హెచ్‌పిసిఎల్ కృషి చేస్తుందని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ అన్నారు. సోమవారం మల్కాపురంలోని హెచ్‌పిసిఎల్ రిఫైనరీలో సంస్థ ఏర్పాటు చేసిన స్వచ్ఛ పక్వాడా ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 2014 నుంచి హెచ్‌పిసిఎల్ సహకారం అందిస్తోందన్నారు. ఎనిమిది జోన్లలోప్రచారానికి ఎనిమిది ఆటోలను ఏర్పాటు చేసిందని, వాటిల్లో కళజాతా బృందాలు ప్రచారం చేస్తాయన్నారు. ఇవేకాక ఎఫ్‌ఎం రేడియోలో ప్రచారం చేస్తున్నట్లు వెల్లడించారు.

అపోలోలో వృద్ధుడికి అరుదైన ఆపరేషన్

మాట్లాడుతున్న అపోలో కార్డియాలజీ విభాగం వైద్యులు

ప్రజాశక్తి - ఆరిలోవ :ఆరిలోవ హెల్త్‌సిటీ అపోలో ఆసుపత్రిలో 75 ఏళ్ల వృద్ధుడికి అపోలో కార్డియాలజీ బృందం అరుదైన ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించింది.వేపగుంటకు చెందిన వృద్ధుడు మధుమేహం, హైపర్ టెన్షన్, పోస్ట్‌యాంజియోప్లాస్టీతో తీవ్రమైన శ్వాసలోప సమస్యతో బాధపడుతూ అపోలో ఆసుపత్రిలో చేరారు. గుండె కవాటానికి వెళ్లే నాళాలు మూడుకు బదులు రెండే ఉండడాన్ని గుర్తించిన వైద్యులు, రోగిని నార్మల్ కండిషన్‌కి తీసుకు వచ్చి, బంధువులతో చర్చించి రోగికి ద్విపత్ర బృహద్ధమని కవాటంలో ట్రాన్స్ కాథెటర్ కవాట ప్రత్యామ్నాయంగా వైద్యులు నిర్ధారించారు. రెండువైపులా ఉన్న బాహ్య ఇలియాక్ నాళాలు కుచించుకుపోయినట్లు సిటీ స్కాన్ ద్వారా నిర్ధారించుకుని, మొదట పెరిఫెరల్ బెలూన్‌తో కుచించుకు పోయిన నాళాలను వ్యాకోచించే విధంగా చేసి కవాటాన్ని అమర్చారు. రోగిని మూడవ రోజునే హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ చేసారు. శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన అపోలో కార్డియాలజీ వైద్య బృందం డాక్టర్ డికె.బారువాల, డాక్టర్ కె.పాణిగ్రహి, డాక్టర్ చక్రధర్ పేడాడ, డాక్టర్ శశాంక్, డాక్టర్ రవికాంత్, డాక్టర్ జైదీప్‌కుమార్ త్రివేది, కార్డియాక్ అనస్థీషియా బృందాన్ని అపోలో ఆసుపత్రి యాజమాన్యం అభినందించింది.

12 నుంచి సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు

ప్రజాశక్తి- భీమునిపట్నం : ఈనెల 12 నుంచి 15 వ తేదీ వరకు సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు జరుగనున్నాయని స్థానిక ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారువిశాఖ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ డైట్ కళాశాలల్లో 2015-17 నుంచి 2018- 20 వరకు డిఇఎల్ఇడి కోర్సు చదివి, మొదటి ఏడాది ఫైనల్ లెసన్ టీచింగ్ ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరు కాని వారికి, ఫెయిలైన విద్యార్థులకు ఇపుడు సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అలానే 2021-23 రెగ్యులర్ విద్యార్థులు, రెండవ సెమిస్టర్ ఫైనల్ లెసన్ టీచింగ్ ప్రాక్టికల్స్ కూడా అదే తేదీల్లో జరుగుతాయని తెలిపారు

రైతుల సమస్యలు పరిష్కరించాలి

సచివాలయాల కార్యదర్శులకు వినతులు



వినతిపత్రం ఇస్తున్న కర్రి అప్పారావు తదితరులు

ప్రజాశక్తి- అచ్యుతాపురం

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన మండలంలోని కొండకర్ల, తిమ్మరాజుపేట, హరిపాలెం సచివాలయాల కార్యదర్శులకు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు మాట్లాడుతూ ఖరీఫ్, రబీ సీజన్లో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, సహకార చక్కెర కర్మాగారాలను ఆధునికీకరించి క్రషింగ్ చేపట్టాలని, సోమనాథన్ కమిషన్ నివేదిక ప్రకారం మద్దతు ధరలను ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బుద్ధ రంగారావు, నర్సింగరావు, గుడివాడ రమణ, ఎస్.రామానాయుడు, శరగడం కనుమ నాయుడు పాల్గొన్నారు.

కె.కోటపాడు : రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయిన బాబు ఆధ్వర్యంలో మండలంలోని చౌడువాడ, గొండుపాలెం, కె.కోటపాడు, ఎ.కోడూరు, వారాడ, వి.సంతపాలెం గ్రామాలలో 11 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయాల కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించరాదని, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ ఆస్తులు వేలం వేసే ఆలోచన విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎర్ర దేవుడు, వనము సూర్యనారాయణ, రాపేటి రామునాయుడు, బొడ్డేటి సన్యాసినాయుడు, లెక్కల దేవుడమ్మ, ఆర్.రామలక్ష్మి, ఇ.సత్యనారాయణ పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని కందిపూడి, బుచ్చియ్యపేట గ్రామ సచివాలయాల కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్వీ నాయుడు, కంఠం రెడ్డి నరసింహులు, పి తాతారావు, అప్పారావు, పి వెంకటరమణ మాట్లాడుతూ రైతులకు విత్తనాలు ఎరువులు ఆర్‌బికెల్లో అందుబాటులో ఉంచాలని, సరుగుడు టన్ను రూ.4300 ధర ప్రకటించాలని, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ రైతులకు చెరుకు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

వినతిపత్రం ఇస్తున్న నాయినబాబు తదితరులు

వినతిపత్రం ఇస్తున్న ఎస్‌వి.నాయుడు తదితరులు

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా

అనకాపల్లి : తెలంగాణా ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రూ.10 వేలు పెట్టుబడి సాయం తక్షణమే అందించాలని కోరుతూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన సోమవారం ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతు 2 లక్షల 45 వేల రూపాయల రుణ భారంతో ఉన్నారన్నారు. దేశంలో ఆత్మహత్యలలో మన రాష్ట్రం 3వ స్థానంలో ఉందని, వీరిలో అత్యధికులు పేద రైతులు, కౌలు రైతులేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వేచలపు వెంకటరమణ, కోరిబిల్లి శంకర్రావు, నరాల శెట్టి సత్యనారాయణ, ఎస్ దుర్గారావు, నాగేశ్వరరావు, అప్పారావు, ఎస్ఎస్ రావు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న కర్రి సుందరయ్య

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో డావిన్సీ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి -మునగపాక రూరల్

మండలంలోని తిమ్మరాజుపేట డావిన్సీ అంతర్జాతీయ పాఠశాల విద్యార్థి జి.హర్షిల్ క్రిష్ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో ప్రతిభను కనబరిచాడు. నరసరావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో డావెన్సీ స్కూల్ విద్యార్థులు పాల్గొనగా ఇందులో హర్షిల్ క్రిష్ 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ నందు తృతీయ బహుమతి, 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ నందు రెండవ బహుమతిని సాధించాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గెలుపొందిన విద్యార్థికి జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, డావెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందరయ్య, డైరెక్టర్ రమణాజీ, పాఠశాల ప్రధానాచార్యులు మీనా మిశ్రా, డిఎస్ఎస్ సూరిబాబు, పాఠశాల స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ అండ్ కోచ్ దేవుడులు పుష్ప గుచ్ఛాలను అందజేసి మెడల్స్ బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సుందరయ్య మట్లాడుతూ విద్యార్థులు తమలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తూ ఉన్నత ఆశయాలతో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులను బహుముఖ ప్రజ్ఞాశాలుగా తీర్చిదిద్దడమే డావెన్సీ స్కూలు ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆచార్య వెంకటరావు

న్యాయ విద్యార్థులకు తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి- సబ్బవరం : స్థానిక దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీలో 2023-24 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవా ఇంటర్నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్.వెంకటరావు మాట్లాడుతూ సమాజానికి మంచి న్యాయవాదులను అందించడమే జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాల ఉద్దేశమన్నారు. విద్యార్థులు నాని పల్కివాలా ఆదర్శంగా తీసుకుని ఎదగాలని, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, చరిత్రల మీద అవగాహన ఎంతగా ఉండేదో ఆయన ఉపన్యాసాలను వింటే అర్థం అవుతుందని చెప్పారు. సామాజిక శాస్త్రాలమీద మీద మంచి అవగాహన ఉన్నవాడే మంచి లాయర్‌గా గుర్తింపు పొందుతారని తెలిపారు. లా విద్యార్థులు తమ టాలెంట్‌తో ప్రపంచ స్థాయి చేరుకోవాలని కోరారు. వర్సిటీ ఇన్చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ పి.శ్రీసుధ మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళిక ప్రకారం కోర్సును పూర్తి చేసి మంచి ప్లేస్‌మెంట్లు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పిజె.నాయుడు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ దయానంద మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యపై చర్చించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్ర మంత్రి వర్గంలో నిరుద్యోగ సమస్యపై చర్చించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నా నిరుద్యోగ సమస్య పరిష్కరించే విధంగా ఏ ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 2 లక్షల 30 వేల ఉద్యోగాల భర్తీ చేసి, మెగా డిఎస్సి ద్వారా ఖాళీగా ఉన్న 55 వేల ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఎస్సై, కానిస్టేబుల్ వయోపరిమితి 45ఏళ్లకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జి రాధాకృష్ణ, భరత్, బాలరాజు, రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూ రీ సర్వేలో దళిత, గిరిజనులకు అన్యాయం చేసిన

రోలుగుంట తహశీల్దారుపై చర్యలు తీసుకోవాలని ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి

జగనన్న భూ రీ సర్వేలో గిరిజనులకు, దళితులకు అన్యాయం చేసిన రోలుగుంట తహశీల్దారు కె.వెంకటేశ్వరరావుపై సమగ్రమైన దర్యాప్తు చేసి, చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎపి గిరిజన సంఘం ఐదో షెడ్యూల్ సాధన కమిటీ ఆధ్వర్యాన సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ రోలుగుంట మండలం పనసలపాడు రెవెన్యూ పరిధిలోని పనసలపాడు, రత్నంపేట గ్రామాల్లో 40 గిరిజన, దళిత కుటుంబాల వారు సర్వే నెంబర్లు 2, 3, 4, 6, 11ల్లోని 20 ఎకరాల్లో తప్పులు డొంకలు తొలగించి పల్లం భూములుగా మార్చి జీడి మామిడి తోట వేసుకొని 50ఏళ్లుగా ఆ ఫలసాయంతో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. 2022 సెప్టెంబర్‌లో పనసలపాడు రెవెన్యూ పరిధిలో సమగ్ర భూ సర్వే చేసే ముందు సమావేశం ఏర్పాటు చేసి సర్వే చేయడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో సాగుదారులను గుర్తించి దళిత గిరిజన సాగుదారులకు 9(2)నోటీస్లు ఇవ్వలేదని, డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ గ్రామసభలో నిర్వహించలేదని పేర్కొన్నారు. సాగులో ఉన్నది దళిత గిరిజనులను కాదని తప్పుడు నివేదికలు ఇచ్చి ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, స్థానికేతరులకు, వ్యాపారులకు పట్టాలు ఇస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యుడైన రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు, కెవిపిఎస్, గిరిజన సంఘం నాయకులు ఈ.చిరంజీవి, బి.చిలుకు నాయకత్వం వహించారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న దళితులు, గిరిజనులు

వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-అనకాపల్లి : వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులు మహిళల జీవితాలతో చెలగాటమాడుతూ బరితెగిస్తున్నారని టిడిపి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఆరోపించారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం జగన్ రెడ్డి విధానాలపై ప్రతిపక్ష పార్టీలు ఎవరైనా విమర్శలు చేస్తే సిఐడి పోలీసులు చేత కేసులు పెట్టి జైలుకు పంపేవారని, ఇపుడు సోషల్ మీడియాలో మహిళలు ఫోటోలు మార్ఫింగ్ చేసి, వారి కుటుంబాలను వీధిలో పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము చెప్పింది వినకుంటే దుమ్మెత్తి పోయడం, వివాహేతర సంబంధాలు ఉన్నట్లు బురద జల్లడం, మహిళల ఫోన్లకు మెసేజ్ లు పంపి బెదిరించడం, శృంగార వీడియోలు ఉన్నాయని పోస్టులు పెట్టడం, సామాజిక మాధ్యమాలో ఫేక్ న్యూస్ సృష్టించడం, ఇలా వికృత క్రీడలకు జగన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వైసిపి సోషల్ మీడియాని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలు పట్ల మహిళా కమిషన్ ఏనాడూ స్పందించలేదన్నారు. సమావేశంలో కాంగ్రేసు సత్యనారాయణ, కుప్పిలి జగన్, విల్లూరి రమణబాబు పాల్గొన్నారు.

నేడు 'యువగళం'కు మద్దతుగా పాదయాత్ర

ప్రజాశక్తి-పరవాడ : టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్ల పూర్తి చేసిన సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు చిన ముసిడివాడ జంక్షన్ ఆంజనేయ స్వామి గుడి నుంచి పెందుర్తి జంక్షన్ వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో జరుగు ఈ పాదయాత్రలో పార్టీ నాయకులు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

14న అడ్డురోడ్డు డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి-చోడవరం : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా అడ్డురోడ్డు ఎస్‌వీఎస్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 14న సుమారు 15 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి టి. చాముండేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్యూలకు ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, పిజి వరకు చదువుకొని 18 నుండి 40 సంవత్సరాలు లోపు యువతీ, యువకులు హాజరు కావచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8247505171 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

వైసిపి నేత అప్పలనాయుడు మృతి

అప్పలనాయుడు (ఫైల్)

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : వైసిపి మండల సీనియర్ నాయకుడు, ఎంపిటిసి మాజీ సభ్యులు జెర్రిపోతుల అప్పలనాయుడు (65) ఆదివారం అర్ధరాత్రి అకస్మాత్తుగా మృతి చెందారు. ఆదివారం అర్ధరాత్రి అకస్మాత్తుగా అస్వస్థత గురై, కొద్ది సమయానికి మతి చెందాడని కుటుంబీకులు తెలిపారు. అప్పలనాయుడు 2001 నుండి 2006 వరకు దిబ్బిడి ఎంపిటిసి సభ్యునిగా పనిచేశాడు. నాడు కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. అనంతరం వైసిపిలో చేరి ఆ పార్టీ కార్యక్రమాల్లోనూ కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. అప్పలనాయుడు మృతదేహాన్ని మాజీ శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్ రాజు, జెడ్పిటిసి సభ్యులు దొండ రాంబాబు, టిడిపి చోడవరం నియోజకవర్గం ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, వైసిపి మండల ఇన్చార్జి గేదెల శేషు, పలు గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు సందర్శించి నివాళు లర్పించారు. అప్పలనాయుడు మృతి వైసిపికి తీరని లోటని వైసిపి కార్యకర్తలు, నాయకులు వాపోయారు.

బీసీలు మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

ప్రజాశక్తి-అనకాపల్లి

బీసీలు మరో స్వాతంత్ర్య ఉద్యమానికి సిద్ధం కావాలని బీసీల రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. స్థానిక విజయ రెసిడెన్సీలో సోమవారం జరిగిన చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్, బీసీల ఐక్యత, సాధికారత, రాజ్యాధికారం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన 50 మంది బీసీ ముఖ్య నేతలు, మేధావులు మాట్లాడారు. బీసీ అసోసియేషన్ రాష్ట్ర ఇంచార్జ్ ఆడారి కుమారస్వామి మాట్లాడుతూ బీసీలందరూ చైతన్యంగా ఒకే వేదిక పైకి రావాలని పిలుపునిచ్చారు. బీసీల జీవోలు జారీ చేసేటప్పుడు బీసీల సంఘాలతో చర్చించాలని కోరారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఆయా పార్టీల సబ్ కమిటీలోనే బీసీలకు పదవులు కల్పిస్తున్నారని ప్రధాన కమిటీలో కూడా కీలకమైన బాధ్యతలు బీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో వేల సంఖ్యలో బీసీల సదస్సును అనకాపల్లి జిల్లా హెడ్ క్వార్టర్లో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలు బీసీ సంఘాల నాయకులు సాదం భాస్కర్ యాదవ్, పెంటకోట వెంకటరావు, మళ్ల సురేంద్ర, కొణతాల వెంకట అప్పారావు, విల్లూరి పైడారావు, బొడ్డేడ అప్పారావు, ఆళ్ల శివరామ సత్యనారాయణ, పీలా నీల తిలక్, పినబోయిన అప్పారావు, పి యాదవ్, ఆళ్ల సూర్య రామకృష్ణ, కాండ్రేగుల సర్వేశ్వరరావు, భీమరశెట్టి శ్రీనివాసరావు, గుర్రం నూకరాజు, బోడి వెంకట్రావు, విజయ్ కుమార్, కొణతాల హరినాథ్ బాబు, ఆళ్ళ నాగేశ్వరరావు, కొమ్మోజు రమేష్ పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బిసి సంఘాల నేతలు

హాస్టల్ నూతన భవనానికి కృషి

ప్రజాశక్తి-అనకాపల్లి : శిథిలావస్థలో ఉన్న గాంధీనగరం బీసీ వసతి గృహానికి నూతన భవనానికి కృషి చేస్తానని వైసిపి అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. ఆయన జన్మదిన వేడుకల్లో భాగంగా సోమవారం అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ ఆళ్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అమ్ములు శ్రీను ఆధ్వర్యంలో హరిసెట్టి క్లినిక్ ల్యాబ్ కుమారస్వామి సహకారంతో విద్యార్థులకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన భవనానికి తన సొంత నిధులతో తక్షణమే తాత్కాలికంగా బాగు చేయిస్తానని, అధికారులతో చర్చించి నూతన వసతిగృహ భవనానికి నిధులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బొట్టా చిన్ని యాదవ్, కొణతాల రాజు, దినేష్, చిరంజీవి, సతీష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సత్యనారాయణ, డిఎస్టి వెల్ఫేర్ ఆఫీసర్ పీలా నారాయణరావు, బీసీ వార్డెన్ శ్రీను సంతోష్, యల్లపు శ్రీనివాస్, పలక కాసులు, కోటిపల్లి శ్రీను, కోయిలడ నాగు, సందవరపు కుమార్ పాల్గొన్నారు.

స్పందనకు 310 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి 310 అర్జీలు అందాయి. వీటిని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ అధికారి మంజుల వాణి, డిఆర్డిఎ పీడీ ఎ.లక్ష్మీపతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్పి కార్యాలయంలో 52 ఫిర్యాదులు

ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ స్వీకరించారు. ఆస్తి తగాదాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. వీటిని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలి

అనకాపల్లి ఎన్‌టిఆర్ జిల్లా ఆసుపత్రితో సహ జిల్లాలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం లేదని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని సిపిఎ జోనల్ కార్యదర్శి వైఎన్ భద్రం సోమవారం స్పందనలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న వారికి ప్రభుత్వం పారితోషకం ఇచ్చి సాగనంపేదని, కాని కరోనా తర్వాత ఆపరేషన్లు చేయక అనేకమంది పేద మహిళలు ప్రైవేట్ ఆసుపత్రులలో వేలకు వేల రూపాయలు వెచ్చించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. వెంటనే అన్ని ఆసుపత్రులలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ను కోరారు.

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై వాలంటీర్ల నిరసన

ప్రజాశక్తి- వడ్డాది : ఏలూరులో జరిగిన సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థపై కామెంట్ చేసేందుకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బుచ్చయ్య పేట మండలం వడ్డాది పరిధిలో గ్రామ వాలంటీర్లు సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఏలూరు వారాహి యాత్రలో పవన్ కళ్యాణ్ వాలంటరీలపై చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని, వాలంటరీలుకు పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

వైస్ ఎంపిపిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన

ప్రజాశక్తి - బుచ్చయ్య పేట : మండలంలోని బుచ్చయ్యపేట గ్రామ శివారు నేతవానిపాలెం గ్రామంలో తాగునీటి బావిని అర్ధరాత్రి సమయంలో మట్టితో కప్పించిన అధికార పార్టీకి చెందిన దిబ్బిడి యంపిటిసి సభ్యుడు, వైస్ ఎంపీపీ గొంప చినబాబుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నేతవానిపాలెం గ్రామానికి చెందిన వందలాదిమంది సోమవారం ఎంపిడిఒ కార్యాలయాన్ని ముట్టడించారు. నేతవానిపాలెం గ్రామస్తులు తాగునీటి అవసరాలకు వినియోగించే లచ్చన్న నుయ్యిని ఆదివారం అర్ధరాత్రి సమయంలో ట్రాక్టర్లతో మట్టిని తోలి జెసిబిలతో కప్పించారని గ్రామస్తులు తెలిపారు. వందల సంవత్సరాల నుండి గ్రామస్తులు తాగునీటికి ఉపయోగించుకునే బావిని అక్రమంగా కప్పించారని, సదరు వైస్ ఎంపిపి పై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎంపిడీవో, తహసిల్దార్, బుచ్చయ్యపేట పోలీసులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ బోడి రాము, వియ్యపు రాము, బర్నికాన నాయుడు బర్నికాన దేవుళ్ళు , వియ్యపు రాజు, 200 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -కశింకోట : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కలగా లక్ష్మి అన్నారు మండలంలోని గొబ్బూరు పంచాయతీ కార్యాలయంలో సోమవారం జరిగిన జగనన్న సురక్ష సమావేశంలో ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా గున్నయ్య నాయుడు, స్థానిక సర్పంచ్ మళ్ళ మణి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రావికమతం : జగనన్న సురక్షతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఎంపీపీ పైలరాజు అన్నారు. మండల కేంద్రంలో జగనన్న సురక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, రావికమతం మండల సచివాలయ కన్వీనర్ జగ్గారావు, ఎంపీడీవో వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల : జగనన్న సురక్షలో వచ్చిన దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించి ధ్రువపత్రాలు అందజేయాలని మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు సూచించారు. వెంకటాపురంలో మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ, తహసిల్దారు జానకమ్మ, రామచంద్ర పాలెంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైల రమేష్, సర్పంచులు ఇందిర భవాని, పరదేశమ్మ, డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, ఈవోపిఆర్‌డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలో కొత్తఎల్లవరం, కొంగసింగి గ్రామ సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, ఇన్‌చార్జ్ తహశీల్దార్ ఆనందరావు, ఈఒపిఆర్‌డి రఘురాం, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, యూత్ అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు పాల్గొన్నారు.

కొత్తకోట : జగనన్న సురక్ష గ్రామ సభలు రావికమతం, కొత్తకోట-3 గ్రామ సచివాలయా లలో నిర్వహించారు. రావికమతంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి పైల రాజు, మండల వైసిపి అధ్యక్షుడు ముక్కా మహలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ పాల్గొని పలువురికి ధ్రువపత్రాలు అందించారు. కొత్తకోటలో సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, డిసిఎంఎస్ డైరెక్టర్ జి.సత్యదేవ తదితర్లు పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ 'మహేశ్వరరావు, ఎంపిడివో వెంకన్నబాబు పలువురు అధికారులు పాల్గొన్నారు.

నక్కపల్లి : ప్రజల ముంగిటకు ప్రభుత్వం సేవలు అందిస్తుందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని డొంకాడ, చిన్నతీనార్ల గ్రామాల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో సీతారామరాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, ఈశ్వరరావు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు, వైసిపి నాయకులు శీరం నరసింహమూర్తి, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ పాల్గొన్నారు .

ఉపాధి హామీ పనుల పునరుద్ధరణపై హర్షం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని ఎర్రవరం గ్రామంలో నిలిపివేసిన ఉపాధి హామీ పనులను పునరుద్ధరించినందుకు అధికారులకు ఉపాధి కూలీలు, సిఐటియు ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఎర్రవరం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీలతో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము మాట్లాడారు. గ్రామంలో ఉపాధి హామీ పనులను అర్ధాంతరంగా నిలిపివేయడంపై తహశీల్దారు, ఎంపీడీవో కార్యాలయం వద్ద కూలీలతో కలిసి ఆందోళన చేసినట్లు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి ఎర్రవరం గ్రామంలో తిరిగి ఉపాధి పనులు ప్రారంభించడానికి అనుమతించారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గించి, ఉన్న సౌకర్యాలు తీసేసిందని విమర్శించారు. గతంలో తట్ట, పార, గుణపం, మంచినీరు వంటి వాటికి అదనంగా డబ్బులు, వేసవి అలవెన్స్ 30శాతం ఇచ్చేవారు, గాయపడితే మెడికల్ కిట్టు అందుబాటులో ఉండేవి, పనికి దూరమైతే రవాణా ఛార్జీలు ఇచ్చేవారు, నేడు అవన్నీ ఆపేసిందని పేర్కొన్నారు. దీంతో కూలీలకు తక్కువ వేతనాలు వస్తున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ.600 ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 రోజులు పనులు కల్పించాలని, బకాయిపడ్డ వేతనాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శశికళ, నాగరాజు, రవణమ్మ, మంగరత్నం పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -వడ్డాది : ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచాన్న పడ్డ కుటుంబ పోషన్‌కు స్నేహాంజలి ఫర్ పూర్ ఆర్గనైజేషన్ ఆర్థిక సాయం అందించింది. బుచ్చయ్యపేట మండలం మంగళాపురం గ్రామానికి చెందిన రోజువారీ కూలి పని చేసుకునే అప్పలబత్తుల లక్ష్మి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచాన పడ్డారు. వారి కుటుంబ పోషణ, హాస్పిటల్ ఖర్చులకై ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఆర్గనైజేషన్ సభ్యులు సోమవారం పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు పెంకి శివ, ముత్యాల చంద్రశేఖర్ మాట్లాడుతూ అవకాశం ఉన్నంత వరకు నిరుపేదలకు సహాయం అందించడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు.

విత్తన శుద్ధితో చీడపీడలకు దూరం

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవామృతంతో విత్తన శుద్ధి చేసి వరి పంట సేద్యం చేయడం ద్వారా చీడపీడలకు దూరంగా ఉండవచ్చని, ఆరోగ్యకరమైన అధిక ఉత్పత్తి సాధ్యమని డిపిఎం లచ్చన్న తెలిపారు. మండలంలోని మామిడిపాలెం గ్రామంలో సోమవారం సర్పంచు పూడి పరదేశి నాయుడు ఆధ్వర్యంలో సామూహిక జీవామృతం తయారీ చేపట్టారు. నాటు ఆవు పేడ నాటు ఆవు మూత్రం, 50 గ్రాముల సున్నంతో జీవామృతం తయారు చేయవచ్చన్నారు. రైతులు సామూహికంగా 200 లీటర్ల జీవామృతం తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సత్యారావు, నాగేశ్వరరావు, ఐసిఆర్‌పిలు మోహన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ అవినీతి వైసిపిని గద్దె దింపే వరకు విశ్రమించేది లేదని జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుందరపు విజయ్ కుమార్ అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ప్రజలకు వరగబెట్టేది ఏమీ లేదన్నారు. భూ దందాలు, వేలాది కోట్ల రూపాయలు ఆర్జించటమే ధ్యేయంగా పెట్టుకున్నారు తప్ప, ప్రజల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. పోరాటం ఫలితంగానే గుంతలు పడ్డ అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు మార్గం మరమ్మతులు చేపట్టారన్నారు. జనసేన నాయకులు టెక్కలి పరశురాం, పాలిపిన్ని రాము, సరోజిని, వెంకటేశ్వరరావు, అల్లాడ భాస్కరరావు, పాల్గొన్నారు.

సర్వే రిపోర్టులో వివరాలు చూసుకోవాలి

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని తోటాడ పంచాయతీ గ్రామాల్లో భూముల సర్వే ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో సంబంధిత భూ యజమానులు సర్వే రిపోర్టర్లో వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్నది చూసుకోవాలని తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి భర్త కోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు సోమవారం సచివాలయంలో వీఆర్వో సమక్షంలో సర్వే రిపోర్టర్ కాపీలను భూ యజమానులకు అందజేశారు. సర్వే రిపోర్టర్ లో లోటుపాట్లు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. అలా చేయడం ద్వారా మళ్లీ రీ సర్వే చేపట్టి వాస్తవ రిపోర్టర్ను అందజేయబడుతుందని చెప్పారు. ఎటువంటి అపోహలు ఉన్నా సచివాలయంలో వీఆర్వోని సంప్రదించవచ్చని అన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

పెద్ద పులి సంచారం

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి మండలం ఇసుక గడ్డ మినీ జలాశయం పరిసర అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది గుర్తించారు. పులి సంచరిస్తున్న ప్రాంతంలో పాదముద్రలను యానిమల్ వారియర్స్ కన్జర్వేషన్ సొసైటీకి చెందిన నిపుణులు బృందం (టైగర్ ఎక్స్ పర్ట్) పరిశీలించిన అనంతరం పెద్దపులి సంచరిస్తున్నట్లు వారు నిర్ధారించారు. దేవరాపల్లి -అనంతగిరి మండలాల సరిహద్దుల్లో అటవీ ప్రాంతంలో పెద్దపులి జాడ తెలుసుకోవడం కోసం ట్రాప్ కెమెరాలను అమర్చినట్లు జనపద రేంజ్ అధికారి వి శ్రీకాంత్ సోమవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా వెల్లడించారు. గత మూడు రోజుల నుంచి ఈ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు గిరిజనులు చెప్పడంతో తమ సిబ్బందిని అప్రమత్తం చేశామని అది సంచరించిన ప్రాంతంలో దాని అడుగుజాడలు పరిశీలించిన అనంతరం నిర్ధారించడం జరిగిందన్నారు తెలిపారు. దేవరాపల్లి మండలం బుచ్చింపాలెంతోపాటు వాలాబు పంచాయతీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ ఒక్కరు ఒంటరిగా అడవుల్లోకి వెళ్లరాదన్నారు. రేవలపాలెం, జీనబాడు అటవీ ప్రాంతం నుంచి ఇసుక గడ్డ రిజర్వాయర్ సమీపంలోని బుచ్చంపాలెం పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు తాము గుర్తించినందున ముందస్తుగా ఈ హెచ్చరిక చేసినట్లు రేంజర్ శ్రీకాంత్ పేర్కొన్నారు.

ఉత్తమ రైతు పరశురామ్‌కు సన్మానం

ప్రజాశక్తి -అచ్యుతాపురం : మండలంలోని హరిపాలెం గ్రామానికి చెందిన శరగడం పరశురామును నాలుగవసారి ఉత్తమ రైతుగా గుర్తించి సన్మానం చేశారు. రైతు దినోత్సవ సందర్భంగా డాక్టర్ ఎన్.జి.రంగా యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పరశురాముకు శాలువ కప్పి ప్రశంసా పత్రం అందజేశారు. గతంలో 2021లో ఉత్తమ రైతుగాను, బిసిటి- కెవికెలో 2022, ఐసిఏ ఆర్ ఫౌండేషన్ రోజు అభ్యుదయ రైతుగా, 2021లో వరల్డ్ సాయిల్ డే సందర్భంగా ఉత్తమ రైతుగా నిలిచారు.

వినతిపత్రం ఇస్తున్న నేతలు

విత్తనాల సరఫరాలో విఫలం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: రైతులను ఆదుకోవ డంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ విమర్శించారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయన్నారు.రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొల్లి రాజు మాణిక్యం, మేకా సత్యనారాయణ మాట్లాడుతూ, విత్తనాలకు ఆర్‌బికెల్లో ముందుగా డబ్బులను చెల్లించినా విత్తనాలు సరఫరా చేయలేదన్నారు.అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులకు సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతు సంఘం జిల్లా నాయకులు శివలంక కొండలరావు, జి గురుబాబు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న బస్ యాత్ర

ఎంవిఆర్ ఆధ్వర్యంలో తీర్థ యాత్రలు

ప్రజాశక్తి-మాడుగుల:ప్రముఖ వ్యాపార వేత్త అనకాపల్లికి చెందిన ఎం.వెంకటేశ్వరరావు అధ్వర్యంలో నిత్య ఉచిత తీర్థ యాత్రలు కొనసాగుతున్నాయి. వృద్దులకు అన్నవరం, సింహాచలం, కనక మహాలక్ష్మి ఆలయాలను ఉచితంగా సందర్శించే విధంగా అల్పాహారం, భోజనాలు, మంచినీరు వంటి సదుపాయాలు కల్పిస్తూ బస్ సర్వీసులు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నియోజకవర్గం లోని సూర్యనారాయణపురంలో బస్ యాత్ర ప్రారంభించారు.

జూనియర్ కాలేజీలో నాణ్యమైన విద్య

ప్రజాశక్తి-మాడుగుల:ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన, నాణ్యమైన విద్య ప్రమాణా లకు కృషి చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.శిరీష తెలిపారు. డిగ్రీ కళాశాల వేరే భవనంలోకి మారడంతో ప్రస్తుతం రెండు పూటలా కళాశాల తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నలుగురు ప్రభుత్వ, 19 మంది కాంట్రాక్టు అధ్యాపకులు, నలుగురు నాన్ టీచింగ్ స్టాఫ్ విధులు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు సమయ పాలన పాటించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కొందరు అధ్యాపకులు ఏళ్ల తరబడి ఇక్కడే వుంటూ కళాశాలలో వివాదాలకు తెర లేపుతున్నారనే ఆరోపణలపై ప్రశ్నించగా కొందరు కాంట్రాక్టు అధ్యాపకుల రెన్యువల్ పెండింగ్‌లో వున్నాయని తెలిపారు.

అవి నకిలీ నోట్లు కాదు : ఎస్ఐ

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్‌లో వచ్చినవి నకిలీ నోట్లు కాదని ఎస్ఐ శిరీష తెలిపారు. ఆదివారం పత్రికల్లో వచ్చిన నకిలీ నోట్లు చలామణి కథనంపై సోమవారం ఆమె స్పందించి మాట్లాడారు. పెట్రోల్ బంక్ లో ఉన్న డబ్బులు కౌంటింగ్ మిషన్ టెక్నికల్ సమస్య రావడంతో కొన్ని నోట్లను ఫేక్ అని చూపించిందన్నారు. ఫేక్ అని చూపించిన నోట్లను బ్యాంక్ అధికారుల సమక్షంలో తనిఖీ చేయించగా నకిలీ నోట్లు కాదని నిర్ధారణ అయిందన్నారు.

త్వరితగతిన గృహ నిర్మాణాలు

ప్రజాశక్తి -నక్కపల్లి:త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికాణి రమామణి సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నక్కపల్లి, పాయకరావుపేట మండలాలకు చెందిన హౌసింగ్ అసిస్టెంట్లతో గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా జగనన్న కాలనీలపై ఆరా తీశారు. లబ్దిదారులతో ఎప్పటి కప్పుడు మాట్లాడి త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలని ఆదేశించారు. సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని, బిల్లులు మంజూరు, సామగ్రి పంపిణీల్లో పారదర్శకంగా వ్యవహరించా లన్నారు. అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈనెలాఖరు నాటికి అనకాపల్లి జిల్లాలో 15వేల వరకూ జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు పూర్తవుతాయని, ఇప్పటికే 13,453 పూర్తయ్యాయని రమామణి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 58,084 గృహాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, 11,452 గృహాలకు సంబంధించి పునాదులు పూర్తయ్యాయని, 23,723 బేస్మెంట్, 2,927 శ్లాబ్ స్థాయి, 1657 గృహాలకు సంబంధించి శ్లాబులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో హెడ్ క్వార్టర్ డీఈ పీవీఎస్ఎన్ఆర్ ప్రసాద్, స్థానిక డీఈ విజేయుడు, ఏఈ డీఏ రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రమామణి

పథకాలపై ఎమ్మెల్యే ఆరా

పథకాల బుక్‌లెట్‌ను ఇస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

ప్రజాశక్తి-పాయకరావుపేట:పాయకరావుపేట మండలం పి ఎల్ పురం గ్రామంలో గడపగడపకు రెండో రోజు కార్యక్రమం సోమవారం గొల్ల బాబురావు ప్రారంభించారు ఈ మేరకు సర్పంచ్ పడాల సోమన్న దొర ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి గడప మహిళను అడిగి తెలుసుకున్నారు.అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే వారందరికీ వచ్చే విధంగా కృషి చేయాలని శాసనసభ్యులు సూచించారు.ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పని చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబురావు, ప్రచార పబ్లిక్ వింగ్ జిల్లా అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా, సర్పంచ్ పడాల సోమన్న దొర, జగత శ్రీను, బీసీ నాయకులు కేసన్ కుర్తి సత్తిబాబు పాల్గొన్నారు.

'వాలంటీర్‌ను తొలగించలేదని పార్టీకి దూరం'

ప్రజాశక్తి-గొలుగొండ:వాలంటీర్‌ను విధుల నుంచి తొలగించలేదనే కారణంగానే వరహాలబాబు పార్టీని విడాడని నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురాం, గ్రామ పార్టీ అధ్యక్షులు వాసం లోవనారాయణ అన్నారు. పార్టీలో ప్రాధాన్యత లేనందునే వైసిపిని వీడుతున్నానని వరహాలు బాబు చేసిన అభియోగానికి సోమవారం వైసిపి నాయకులు విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో గ్రామంలో అందరికీ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో వరహాలు బాబే ముఖ్య భూమిక పోషించేవాడన్నారు. ఒక మహిళా వాలంటీరును విధుల నుంచి తొలగించమని అతను తమని కోరాడన్నారు. బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించే వాలంటీర్‌ను తాము తొలగించడానికి అంగీకరించ లేదని, అందుకోసమే అతను పార్టీని విడిచి వెళ్లి పోయాడని వారు తెలిపారు. గ్రామంలో ఒక వ్యక్తి వెళ్లిపోయినంత మాత్రాన వైసిపి పార్టీకి ఏ విధమైన నష్టం ఉండదని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాసిలి బాలసుబ్రమణ్యం, స్కూల్ కమిటీ చైర్మన్ లోవరాజు, వాలంటీర్ బుజ్జి, పార్టీ కార్యకర్త లు అప్పన్న దివాణం తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన నేతలు

ప్రజాశక్తి-రోలుగుంట:మండల తహశీల్దార్ వరహాలను రాష్ట్ర రెల్లి హక్కు రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, నర్సీపట్నం వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, మట్ట అప్పారావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌ను కోరారు.

తహశీల్దార్‌కు అభినందనలు తెలుపుతున్న నేతలు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి -రావికమతం:ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రాజెక్టు రిసోర్స్ పర్సన్ నిర్మల సూచించారు. మండల కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నారు వేసేటప్పుడు విత్తన శుద్ధి చేసిన విత్తనాలను మాత్రమే వేసుకోవాలన్నారు. ,బీజామృతంతో విత్తన శుద్ధి చేసిన విత్తనాలు వేసుకుంటే తెగులు సంక్రమించకుండా కాపాడుతుందన్నారు. రసాయనిక ఎరువులు వాడటంతో ప్రజల జీవన ప్రమాణాలు తగ్గి పోవడంతో పాటు పలు రకాల రోగాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పలువురు పాల్గొన్నారు.

గొలుగొండ: గుండుపాల గ్రామంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ ప్రతినిధి అనిత మాట్లాడుతూ ,ప్రకృతి వ్యవసాయంతో తక్కువ పెట్టుబడులతో అధిక నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునన్నారు. ప్రకృతి సేద్యం చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులందరూ పంట దిగుబడులను పెంచే పద్ధతులపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అనిత

రైతుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:రైతాంగం సమస్యలను పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మండలంలోని దోసలపాడు, చందనాడ గ్రామ సచివాలయాల్లో కార్యదర్శిలకు సోమవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు ఎం.రాజేష్, రైతు సంఘం గ్రామ అధ్యక్షులు వెంకన్న, ఖండిపల్లి సత్యనారాయణ, గట్టెం సత్తిబాబు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

వరి నారు మడుల పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:ఆరోగ్యవంతమైన వరి నారుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని, అందుకు అనుగుణంగా రైతులు వరి నారుమడులను సిద్ధం చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ సూచించారు. మండలంలోని డొంకాడ, గొడిచెర్ల, దేవవరం గ్రామాల్లో సోమవారం సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వరి నారు మడులను పరిశీలించారు. నారుమడిని పది రోజుల వ్యవధిలో 2,3 సార్లు దమ్ము చేసి చదును చేయాలన్నారు. ఐదు సెంట్లు నారుమడికి 2 కేజీల నత్రజని, కేజి భాస్వరం, పొటాష్‌ను దుక్కిలో వేసుకోవాలని సూచించారు. తర్వాత విత్తన శుద్ధి చేసి మొలక కట్టిన విత్తనాన్ని సెంటుకి 5 కేజీల చొప్పున జల్లుకోవాలన్నారు. జింక్ లోపాన్ని గమ నిస్తే లీటర్ నీటికి 2 గ్రాముల సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారి చేయాలని, వరి నారు మడులు ఎండి పోకుండా తగినంత నీటిని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సత్యనా రాయణ, రైతులు పాల్గొన్నారు.

ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని మత్స్యకార గ్రామాలైన రాజయ్యపేట, బోయపాడు సముద్ర తీర ప్రాంతంలో ఫిష్ లాండింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని మత్స్యకారులు కోరారు. సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందనలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని తీర ప్రాంత గ్రామాల్లో మత్స్యకారులు సముద్రాన్ని నమ్ముకుని వేట చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఫిష్ ల్యాండింగ్ సెంటర్ లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మంజూరు చేసిందని, నేటి వరకు ఏర్పాటు చేయలేదన్నారు. ఇప్పటికే అనేకసార్లు అధికారులు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుకు భూములు పరిశీలించారన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు గోసల సోమేశ్వరరావు, పిక్కి కాశీ, ఏరిపల్లి నాగేష్, పిక్కి కాశీ, చేపల సోమేష్, బొంది నూకరాజు, పిక్కి నూకరాజు, పిక్కి అప్పలరాజు, కారే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఘనంగా వేచలపు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -కోటవురట్లం నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే వేచలపు శ్రీరామమూర్తి జన్మదిన వేడుకలు ఆయన కుమారులు జనార్ధన్, భాస్కరరావు ఆధ్వర్యంలో స్వగ్రామమైన పాములవాక గ్రామంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం, కోటవురట్ల, మాకవరపాలెం, నాతవరం మండలాలకు చెందిన పలువురు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటవురట్ల మండల నాయకులు, మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, రాజుపేట సర్పంచ్ వెంకటరమణ, కోటవురట్ల ఎంపీటీసీ సూర్యరావు, బోడపాలెం మాజీ సర్పంచ్ సత్యనారాయణ, సుంకర బాబ్జి పాల్గొన్నారు.

అంగన్వాడీల ఆందోళనకు మద్దతు

ప్రజాశక్తి -నక్కపల్లి:అంగన్వాడీలు చేపట్టిన 36 గంటల ధర్నాకు ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఐసిడిఎస్ పరిరక్షణ, అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని చేపట్టిన న్యాయమైన ఆందోళనను ఏపీ రైతు సంఘం మద్దతు ఇస్తుందన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచడంతో పాటు గ్యాస్ నేరుగా అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వమే సరఫరా చేయాలని తెలిపారు. 2017 నుండి టిఎ, డిఎలు తక్షణమే అంగన్వాడీలకు చెల్లించాలని, రాజకీయ జోక్యం, వేధింపులు, పని భారాన్ని తగ్గించాలని, సిఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.

దీక్షలో గిరిజనులు

కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి -కోటవురట్ల:పాఠశాల, రోడ్డు నిర్మాణం చేపట్టాలని గొట్టివాడ శివారు అణుకు గిరిజనులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 4వ రోజుకు చేరుకున్నాయి. తమ గ్రామానికి రహదారి, పాఠశాల భవనం ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు, సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గిరిజన మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజు మాట్లాడుతూ, గిరిజన గ్రామమైన అణుకు గ్రామానికి కనీస మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. రహదారి నిర్మాణాలకు స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న అప్పలరాజు ,కూలీలు

ఉపాధి కూలీలకు
200 రోజుల పని దినాలు కల్పించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ రూ.600లు చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలోని దోసలపాడులో సోమవారం ఉపాధి కూలీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, వ్యవసాయ పనులు లేక కూలీలు ఉపాధి హామీ పనులపైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. చాలా కుటుంబాల్లో 100 రోజులు పని పూర్తి చేసి ఉన్నారని, పనులు లేక పస్తులతో జీవించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల స్థితిగతులు పరిగణనలోకి తీసుకుని 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతో పేదలు ఎలా జీవించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, జుత్తుక అప్పారావు, కొల్లి దేవుళ్ళు, పక్కుర్తి రమణ తదితరులు పాల్గొన్నారు.

బిఎ నాయుడు ఆశయాలను సాధించాలి

సిపిఎం కార్పొరేటర్ బి.గంగారావు

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : పంది మెట్ట ప్రాంతానికి చెందిన సిపిఎం నాయకుడు బి.ఎ.నాయుడు సేవలను ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని, ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు విజ్ఞప్తి చేశారు. బి.ఎ.నాయుడు వర్ధంతి సందర్భంగా సోమవారం పందిమెట్ట జంక్షన్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గంగారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఐద్వా నాయకులు కె.మణి అధ్యక్షత వహించారు. మెడికవర్ హాస్పిటల్స్, స్ఫూర్తి ట్రస్ట్ సౌజన్యంతో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి వంద మందికి పైగా ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన మందులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఐద్వా జోన్ నాయకులు ఆర్. వరలక్ష్మి మాట్లాడుతూ, బి.ఎ.నాయుడు ఆశయాలను సాధించడానికి తామంతా కృతజ్ఞతతో ఉన్నామన్నారు. నాయుడు సతీమణి బి.సత్యవతి మాట్లాడుతూ, నాయుడు ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.నరసింగరావు, సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, డివైఎఫ్ఐ నాయకులు కె.సంతోష్‌కుమార్, ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నివాళుల ర్పిస్తున్న గంగారావు తదితరులు

1/2019 సర్కులర్ ప్రమాణాలు పాటించాలి

-ఎస్‌డబ్ల్యుఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : ఆర్టీసీ కార్మికులకు ఉపశమనం కలిగే విధంగా రూపొందించిన 1/2019 సర్కులర్ ప్రమాణాలు పాటించాలని, అప్పీలు పరిష్కారం చేయాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకత్వంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం ఆమోదించిన తీర్మానంలో కోరింది. జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికులు విధి నిర్వాహణలో జరిగే చిన్న చిన్న పొరపాటులకు తీవ్రమైన శిక్షలు విధించేవారన్నారు. సహజ న్యాయ సూత్రాలను, కార్మిక చట్టాలను గౌరవించే పరిస్థితి ఉండేది కాదన్నారు. సంవత్సరం అంతా పనిచేసినా, ఇంక్రిమెంట్ కలిస్తే అదృష్టంగా భావించేవారన్నారు. శిక్షలు మీద శిక్షలు విధించడం వల్ల దీర్ఘకాలంగా ఇంక్రిమెంట్లు కలవని కార్మికులు అనేకమంది ఉన్నారని తెలిపారు. ఉద్యోగ భద్రతకు యూనియన్లు అనేకసార్లు యాజమాన్యంతో చర్చలు జరిపిన కారణంగా 2019వ సంవత్సరంలో అప్పటి ఎమ్‌డి శిక్షలు యూనిఫామ్‌గా వేసే విధంగా 1/2019 సర్కులర్‌ను తెచ్చారని వివరించారు. ఎక్కడో జరిగిన చిన్న చిన్న పొరపాట్లను భూతద్దంలో చూసి ఇప్పుడు ఈ సర్కులర్ ను పాటించకుండా, మరలా పాత పద్ధతి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. దీనివల్ల కార్మికులలో మరలా నిరుత్సాహం, ఒక రకమైన మానసిక భయాందోళన ప్రారంభమయ్యాయని చెప్పారు. అప్పీలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కార్మికులకు అనుకూలంగా కోర్టు తీర్పులు ఇచ్చినా డ్యూటీలకు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. 1/2019 సర్కులర్‌ను పటిష్ఠంగా అమలు చేయాలని, సత్వరమే అప్పీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు బి.రాములు, ఎంసిహెచ్ అప్పుడు, జిల్లా అధ్యక్షులు పి.సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఎ.సీతాలక్ష్మి, వివిధ డిపోల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

రాజన్న ఆటోనగర్ నిర్మించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : విశాఖపట్నంలోని ఆటో పార్ట్స్, స్క్రాప్ డీలర్స్ కోసం ఆనందపురం మండలం కమనం గ్రామం వద్ద నిర్మించ తలపెట్టిన రాజన్న ఆటోనగర్ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు డిమాండ్ చేశారు. విశాఖ ఆటో పార్ట్స్, స్క్రాప్ డీలర్స్ అసోసియేషన్ (సిఐటియు) ఆధ్వర్యాన సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టర్‌కు స్పందనలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రాజన్న ఆటోనగర్ నిర్మాణం కోసం ఆనందపురం మండలం కమనం గ్రామంలో 150 ఎకరాల 77 సెంట్లు భూమిని రాష్ట్ర ప్రభుత్వం గతంలో కేటాయించిందన్నారు. అయినా అక్కడ రాజన్న ఆటోనగర్ నిర్మాణం మాత్రం చేపట్టలేదన్నారు. సత్వరమే నిర్మాణ సంస్థకు ఆదేశాలు జారీచేసి ఆటోనగర్ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. దీని నిర్మాణం జరిగితే కార్మికుల కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కె.గణేష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

స్వాతికి సాహిత్య పురస్కారం

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్ సతీమణి, కవయిత్రి స్వాతి మరో ఘనత సాధించారు. కొలకలూరి ఇనాక్ జాతీయ సాహిత్య పురస్కారాన్ని సోమవారం హైదరాబాద్‌లో అందుకున్నారు. కవయిత్రిగా ఎన్నో రచనలతో గతంలో పలు పురస్కారాలు పొందారు.తాజాగా మౌనమేఘాలు రచనకు కొలకలూరి ఇనాక్ జాతీయ సాహిత్య పురస్కారం లభించింది. హైదరాబాద్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వాతి పలువురు ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఆమెను గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ కొన లోవరాజు, పందల దేవ, ఎంపిటిసి పూడి దేవ, కుంచా శంకర్, వైసిపి బిసి సెల్ అధ్యక్షులు బేతా పాండు, శీలం శంకరరావు అభినందించారు.

సన్మానిస్తున్న రచయితలు

పలు చోట్ల భారీ వర్షం

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలోని కొన్ని గ్రామాలలో సోమవారం ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. పది రోజులుగా విపరీతమైన ఎండవేడిమికి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈ వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో ఇప్పటికే వరి నారుమడులు తయారు చేసుకొని వరి ఆకులు వెయ్యగా, కొన్ని గ్రామాలలో వర్షం లేక వర్షం కోసం వేచి చూస్తున్నారు. ఈ వర్షం వలన మెట్ట ప్రాంతాల్లో సాగు చేస్తున్న పంటలకు మేలు కలుగుతుందని రైతులు చెబుతున్నారు.

కశింకోట : కశింకోట మండలంలో సోమవారం ఉదయం నుండి ఉష్ణోగ్రత పెరిగి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం వర్షం కురవడంతో వాతావరణం చల్లబడి ఉపశమనం పొందారు.

బుచ్చెయ్యపేట : సోమవారం కురిసిన భారీ వర్షంతో వరి నారు వేసిన రైతుల్లో సంతోషం వ్యక్తమైంది. మండలంలోని పలు గ్రామాలలో గత వారం రోజులుగా రైతులు వరి విత్తనాలు వేశారు. గత రెండు రోజులుగా ఎండలు తీవ్రంగా కాయడంతో రైతులు ఆందోళన చెందారు. అయితే సోమవారం వర్షం కురవడంతో రైతులు ఆందోళన లో వున్నారు.

బుచ్చయ్యపేట : మండలంలో పలు గ్రామాల్లో సోమవారం కురిసిన భారీ వర్షానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా బుచ్చయ్యపేట జంక్షన్ నుండి పాత పోలీస్ స్టేషన్ రోడ్డు వరకు సిమెంటు రోడ్డు వేశారు. అయితే ఈ రోడ్డు కాస్త ఎత్తుగా ఉండడంతో ఇరువైపులా మట్టి ఎక్కువగా ఉండటంతో వర్షపు నీరు రోడ్డుపైన నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు మోకాళ్ళ లోతు వరకు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో పలువురు ద్విచక్ర వాహనదారులు వర్షపు నీటిలో పడిపోయారు. అధికారులు స్పందించి వర్షపు నీరు పారే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కోటవురట్ల:మండలంలో సోమవారం సాయంత్రం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎండ తీవ్రతతో అల్లాడిన ప్రజలు ఒకసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని వర్షం కురిసింది. ఈ వర్షానికి ఇటీవల రైతులు వేసుకున్న వరి నారుమడులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కురిసిన వర్షానికి ప్రధానంగా మండల కేంద్రంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ప్రధానంగా మండల పరిషత్తు కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద రోడ్డుపై నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.

గొలుగొండ: మండలంలో సోమవారం కుండపోత వర్షం కురిసింది. చిన్నపాటి జల్లులతో ప్రారంభమైన వర్షం భారీ వర్షంగా మారింది. మండలంలో కృష్ణదేవిపేట, ఏఎల్ పురం, లింగంపేట, కొత్తమల్లంపేట, ఆరిలోవ అటవీ ప్రాంతం, గొలుగొండ, జోగుంపేట తదితర ప్రాంతాల్లో వర్షం అధికంగా కురిసింది. భానుడి ప్రతాపంతో అల్లాడిన ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది. వరి విత్తనాలు వేసి వర్షాల కోసం ఆశతో ఎదురు చూస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కోటవురట్లలో ప్రవహిస్తున్ననీరు